నవతెలంగాణ

1

జయశంకర్
ములుగు - భూపాలపల్లి

వరంగల్

మంగళవారం జనవరి 14, 2025

ధర్మపురి పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-మంగపేట

మంగపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ఐజేయు ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ ధర్మపురి శ్రీనివాస్ డీఎస్ పుట్టినరోజు వేడుకలు సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్ వద్ద జర్నలిస్టులు ఘనంగా నిర్వహించారు. ధర్మపురి శ్రీనివాస్ కేక్ కట్ చేసి తోటి జర్నలిస్టులకు పంపిణీ చేశారు. శ్రీనివాస్ పుట్టిన రోజున సందర్భంగా మండలంలోని జర్నలిస్టులతోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు శ్రీనివాస కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఇప్పలపెల్లి రమేష్, నల్లూరి మాధవ్, కురిమిళ్ళ శ్యాం, గాజుల పవన్, గ్రామస్తులు వంగారి విశ్వనాథ్ సుంకోజు ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో హైకోర్టు జడ్జి దంపతుల ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ తెలంగాణ హైకోర్టు జడ్జి రాధారాణి దంపతులు సోమవారం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. వారికి దేవస్థానం రాజగోపురం నుండి పూర్ణకుంభ స్వాగతం పలికి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి అర్చన చేయించారు. అనంతరం శ్రీ పార్వతి అమ్మవారి ఆలయంలో వారికి దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్ సత్కరించారు. అర్చక స్వాములు, వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట మహదేవపూర్ సీఐ రామచంద్రరావు, కాళేశ్వరం ఎస్సై థామస్ రెడ్డి దేవస్థానం సిబ్బంది ఉన్నారు.

క్రీడాకారులకు స్పోర్ట్స్ టిషర్ట్ అందజేత



నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న రామకృష్ణపూర్(టి), టేకుమట్ల టీం సభ్యులకు బీఅర్ఎస్ టేకుమట్ల మండల ముఖ్య నాయకులు అది రఘు క్రికెట్ స్పోర్ట్ టిషర్ట్ అందజేయడం జరిగింది. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తి ప్రదర్శించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొడ్డు స దానందం, అధ్యక్షులు నిమ్మల స్వామి, తుమ్మల నాగరాజు, మచ్చ రాజయ్య, రాంకుమార్ స్వామి, రాములు ప్రభాకర్, గ్రామస్తులు క్రీడాకారులు మేకల అశోక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోదావరి నదీ హారతి



నవతెలంగాణ-మహదేవపూర్

దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి నెల పౌర్ణమి రోజున గోదావరి నదీ హారతి కార్యక్రమం నిర్వహిస్తారు. అందులో భాగంగా సోమవారం ప్రధాన అర్చకులు టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం నుంచి గోదావరి నది వద్దకు వెళ్లి గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, దేవస్థానం సిబ్బంది, కాళేశ్వరం గ్రామస్తులు, మహిళలు, సేవాస మితి సభ్యులు పాల్గొన్నారు.

నగరంపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-గణపురం

మండలంలోని నగరంపల్లి గ్రామంలో సోమవారం భోగి సంక్రాంతి పం డుగ సందర్భంగా ముగ్గుల పోటీలను భూక్య హరిలాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి అధ్యక్షుడు ఊర నవీన్ రావు. ఎర్ర బెల్లి భాస్కరరావు హాజరయ్యారు. ముగ్గుల పోటీలలో 30 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పొనగంటి శ్రీధర్ రావు, వడ్డం రాజశేఖర్, డాకూరి కృష్ణారెడ్డి. మామిడిపల్లి రాజయ్య, ఇనుగుల మొగిలి, చందు, బుర్రి నరేష్, గొర్రె రవి, మహిళ విభాగం నుండి బొల్లం అరుణ పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో పేదలకు న్యాయం

కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజా ప్రభుత్వంలోనిరుపేద ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ భూపాల పల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ సోమ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కుటుంభ సభ్యులకు,ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఈ నెల 26వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయన్నారు. రైతుభరోసా,కొత్త రేషన్ కార్డుల జారీ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు ప్రతి గ్రామంలో జనవరి 16 నుండి జనవరి 20 వరకు అధికారులు గ్రామ సభలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలందరూ గ్రామ సభలో పాల్గొనాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి సంభందించిన గ్రామ నాయకులు,మండల నాయ కులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు అందరూ కలసి గ్రామ సభలో పాల్గొనేలా చూడాలన్నారు.



నేడు హేమాచలుడి వరపూజ

నవతెలంగాణ-మంగపేట

రెండో యాదగిరిగుట్టగా ప్రసిద్ధి చెందిన మంగపేట మండలంలోని శ్రీ హేమచల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రంపై వెలిసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వా మి చెంచు లక్ష్మీ అమ్మవార్ల వర పూజ కార్యక్రమం నేడు మల్లూరు గ్రామంలో ఘనంగా నిర్వహించనున్నారు. 2025 మే 12వ తేదీన జరగబోవు స్వామి వారి కళ్యాణ మహెూత్సవం నిర్ణయించడానికి నేడు(మంగళవారం) రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు వేద పండితులు, అర్చకులచే వరపూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. మల్లూరు గ్రామంలోని సంక్రాంతి మండ పం వద్ద నిర్వహించే వరపూజ కార్యక్రమానికి మండల ప్రజలే కాకుండా కాక ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల నుండి భక్తులు తరలి వస్తారన్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రవణం సత్య నారాయణ పర్యవేక్షణలో ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పూజ కార్యక్రమా నికి ఆలయ ఉద్యోగులు, సిబ్బంది తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

ఘనంగా గోదా రంగనాథస్వామి కళ్యాణ మహోత్సవం





నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా భోగి పండగను పునస్కరించుకొని సోమవారం గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహెూత్సవం ఘనంగా జరి గింది. ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి లలిత గోవర్ధన్ దంపతుల శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కళ్యాణం నిర్వ హించారు. వేద పండితులు గోవర్ధన దుర్వాస చార్యులు, గోవ ర్ధన వేణుగోపాలాచార్యులు, ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ ఆధ్వర్యంలో కళ్యాణం జరిగింది. కమిటీ సభ్యులు బం డారు శంకర్ , మోటపోతుల రాజన్న గౌడ్, మాదాస్ మొగి లి, మాదాసు అర్జున్, బూర రాజగోపాల్, మూల శ్రీనివాస్ గౌడ్, దెయ్యాల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా గోదాదేవి కల్యాణం

మంగపేట : మండలంలోని కమలాపురం గ్రామ శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయం, బోరునర్సాపురం గ్రామం లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయాలలో శ్రీ కృష్ణ గోదాదేవి కల్యాణ మహెూత్సవాన్ని సోమవారం కన్నుల పండువగా నిర్వహించారు. నెల రోజుల పాటు ప్రత్యేక పూజలతో గోదాదేవి కళ్యాణ వేడుక పూజలు సోమవారంతో ముగిసాయి. కమలాపురంలోని శ్రీసీతా రామచంద్రస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం శ్రీనివాసా చార్యులు, అర్చకులు ప్రతాపురం వంశీకుమారాచార్యుల ఆధ్వ ర్యంలో, బోరు నర్సాపురం గ్రామంలోని శ్రీ సీతారామాం జనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు జీడికంటి మధు ఆధ్వర్యంలో గోదాదేవి కళ్యాణం నిర్వహించారు. బోరు నర్సాపురం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో మహెూత్సవ వేడుకలకు నర్ర శ్రీధర్, కడియాల సుదర్శన్ నాయుడు, కున్నం వెంకట రెడ్డి, కున్నం కోటి రెడ్డి, కరి వెంకాయమ్మ, బండపెల్లి రవి, మన్నెం నాగేశ్వర రావు, నర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం ఐటిడిఏ : మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో భోగి పర్వదినాన పుర స్కరించుకొని సోమవారం గోదాదేవి రంగనాదుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ క్రతును ప్రధా న అర్చకులు ఎల్లాప్రగడ నాగేశ్వరరావు శర్మ వేద పండితులు మణికంఠశర్మ, కృత్తిక శర్మ కళ్యాణ మహెూత్సవాన్ని జరిపిం చారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిప్‌రావు తాడూరు అల్లి శ్రీనివాస్, మెరుగు వెంకటేశం తాటి కృష్ణ, భాస్కర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



మహదేవపూర్ : మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం అనుబంధ ఆలయం శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సోమవారం వేద పండితులు, అర్చక స్వాములు గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం శాశ్వత కళ్యాణం దాతలకు అర్చక స్వాములు ఆశీ ర్వచనం చేశారు. ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్కేశ్వరం గ్రామంలో...

మహదేవపూర్ : త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయరుస్వామి ఆధ్వర్యంలో మహదేవపూర్ మండలం ఎల్కేశ్వరం గ్రామంలోని సీతారామ చంద్రస్వామి దేవాలయ ప్రాగణంలో గోదారంగనాథుల కళ్యాణ మహెూత్సవాన్ని ఆయన శిష్యులు వరుణ్ చార్యులు, ప్రణయ్ , సుప్ర తిక్చార్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి సుమారు 1500మంది కళ్యాణాన్ని తిలకించారు.వికాస తరంగిణిశాఖ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి, కో శాధికారి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పూజారి నవీన్ చార్యులు పాల్గొన్నారు. సూరారంలో చెన్నకేశవ ఆల యంలో, అంబటి పెల్లి ఆలయంలో, అన్నారం ఆలయంలో రాపెల్లి కోట ఆలయంలోనూ కళ్యాణం నిర్వహించారు.



యువత క్రీడల్లో రాణించాలి

పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్

మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ బండారి సంపూర్ణరవి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

యువత క్రీడల్లో రాణించాలని జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి సంపూర్ణరవి అన్నారు. సోమవారం భూ పాలపల్లి బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి పోలవేనీ మహేందర్ ఉపాధ్యక్షులు సామల హరీష్ ఆధ్వర్యంలో స్థానిక భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని కాసింపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వ హించారు. ముఖ్య అతిథులుగా వారు పాల్గొని క్రీడాకారులకు బహుమతులు ప్ర దానం చేయడం జరిగింది. సీనియర్ క్రికెట్ క్రీడాకారులు పోలవేని అశోక్ యాదవ్ ఇన్‌చార్జి పర్యవేక్షణలో క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మామిడి కుమార్, పొనుగోటి రమేష్, క్రీడాకారులు నలిగేటి సతీష్, జోరు క్రిష్ణ, మేకల అనిల్, చల్లూరి మహేష్ కెక్కర్ల రమేష్, సోమరపు రవితేజ అంగిడి భిక్షపతి, బడితల సాయి, చల్ల అనిల్, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబరాలను దిగ్విజయంగా విజయవంతం చేశారు.

ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మహాసభ

నవతెలంగాణ -తాడ్వాయి



ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలోని వరంగల్ "గిరిజన భవన్" 23 జనవరి 2025న నిర్వహించనున్నట్లు, అందరూ ఆదివాసీ నాయకులు మేధావులు వచ్చి విజయవంతం చేయాలని తుడుం దెబ్బ జిల్లా తూ కన్వీనర్ పాయింట్ వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు మోకాళ్ళ వెంకటేశ్ లు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం పోస్టర్ ఆవిష్కరించారు. సందరేగా వారు మాట్లాడుతూ తుడుం దెబ్బ ఆదివాసి ల అభివృద్ధి కోసం గతంలో ఏఏ విధులు నిర్వహించిందో, భవిష్యత్‌లో ఏం పనులు చేయాలో చర్చించనున్నట్లు తెలిపారు. ఏజెన్సీలో ఆదివాసీల అభివృద్ధి గురించి చర్చించడం జరుగుతుందన్నారు. ఆదివాసి నాయకులు, మేధావులు, విద్యార్థి సంఘం నేతలు మహిళలు హాజరై తుడుం దెబ్బ మహాసభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ టేకుమట్ల గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-టేకుమట్ల

బీఆర్ఎస్ టేకుమట్ల మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో కుందనపల్లి గ్రామ బీఆర్ఎస్ కమిటీ ఎన్నిక చేపట్టారు. గ్రామశాఖ అధ్యక్షుడుగా పోన్నం చంద్ర య్య, ఉపాధ్యక్షులుగా, మాస్కుల రాజయ్య, గుజ్జుల వెంకటేష్, గౌరవ అధ్యక్షులుగా పెరల రాజేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా బోనల సాగర్, సహాయ కార్యదర్శిగా నడిగోట్ల రాజయ్య, కోశాధికారిగా బీ అబ్బ కుమార్, ప్రచార కార్యదర్శిగా జూజిరి కు మారస్వామి, ముఖ్య సలహాదారుగా పర్లంది పైడి, దోమ్మటి ఓదెలు, జంగిలి లక్ష్మణ్ రావ్, అంకుష్, బోనల నర్సయ్య, వేల్పుల సమ్మయ్యను ఎన్నుకున్నారు. ఎన్నిక కు స హకరించిన మండల అధ్యక్షులు సట్ల రవిగౌడ్‌కు గ్రామశాఖ నూతన అధ్యక్షుడు పొ న్నం చంద్రయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పీటీసీ పింగిలి వెంకటేశ్వర్లరెడ్డి, పిఏసిఎస్ మార్కెట్ డైరక్టర్ మారం లింగారెడ్డి, మాజీ ఎంపిపి బందెల నరేష్, గువ్వడి లక్ష్మణ్, యూత్ నాయకులు మేకల రాజు, సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'భోగి' సంబరాలు





నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండలకేంద్రంలో సోమవారం శ్రీ వాసవి కన్యకా పర మేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణంలో సోమవారం సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి మంటలు నిర్వహించారు. భోగి మంటలకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. గత ఆదివారం ముగ్గుల పోటీలను నిర్వ హించగా విజేతలకు నగదు బహుమతిని పిఆర్‌ఆర్ యూ నిటీ అండ్ చారిటీ ట్రస్ట్ నిర్వాహకులు మదుగూరి నాగేశ్వర రావు అందచేశారు. నిర్వాహకులు మదుగూరి నాగేశ్వరరావు, నూక ప్రభాకర్ వెలకుర్తి లక్ష్మణ చారి, సరికొప్పుల వెంకటేశ్వర్లు ముక్కెర బిక్షపతి ముక్కెర లాలయ్య పున్నెం కిరణ్, పున్నెం ప్రశాంత్ గాజర్ల శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : భోగ భాగ్యాలు ఇచ్చే భోగి పండుగను సోమవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలంతా తెల్లవారుజామున లేచి ఎంతో ఉత్సా హంగా భోగి మంటలను వేసుకున్నారు. సమీప గోదారి నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి ఆయా గ్రామలలోని దేవాలయాలకు వెళ్లి పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి వేడుకల్లో భాగంగా తొలి రోజు భోగి పండుగ వేడుకలతో ఊరు వాడలా సందడి నెలకొంది. గ్రామాలను విడిచి పెట్టి ఉద్యోగ, వ్యాపార పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు చేరుకోవడంతో మండలంలోని గ్రామాలన్నీ జన సందో హంతో సందడిగా మారాయి. కమలాపురంలోని శ్రీసీతా రా మచంద్రస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం శ్రీనివాసాచార్యులు, అర్చకులు ప్రతాపురం వంశీకుమారాచార్యుల ఆధ్వర్యంలో భోగి నిర్వహించారు.



రెడ్డి కాలనీలో భోగి సంబరాలు

భూపాలపల్లి టౌన్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి ఆధ్వ ర్యంలో జిల్లా కేంద్రంలోని రెడ్డికాలనీలో భోగి సంబురాలు సో మవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ మాడ కమల,చీకటి గణేష్,బద్దెల వంశీ, వినయ్ నాయక్, గెల్లి హరీష్,శరత్, శివప్రసాద్ రెడ్డి,ఆదిత్య, రామన్,సాయి,చరణ్ కాలని వాసులు పాల్గొన్నారు.

2
నవతెలంగాణ
వరంగల్
మంగళవారం జనవరి 14, 2025

ఆడెపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ కాశీబుగ్గ



సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం 36వ డివిజన్ చింతల్ బస్తి హనుమాన్ టెంపుల్ వద్ద ఆడెపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ఆడెపు వెంకటేష్ మాట్లాడుతూ చింతల్ బస్తీలో జరిగిన ముగ్గుల పోటీలో సుమారు వందమంది మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని సంక్రాంతి పండగ వాతావరణం ఉట్టి పడేలా ముగ్గులు వేశారని అన్నారు. మన సాంస్కృతి సాంప్రదాయాలను ముందు తరం వారికి తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పోటీలో గెలుపొందిన విజేతలకు కార్యక్రమ ముఖ్య అతిథి డాక్టర్ కటకం శ్రీదేవి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అంబటి మీనా, ఆకుల ధనలక్ష్మి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



అన్నారం దర్గా ఉర్సు ఉత్సవాలకు తరలిరావాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ యాకూబ్ షావలి దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల 16 నుండి మూడు రోజుల పాటు జరగనున్నాయని, భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ రియాజ్ పిలుపునిచ్చారు.మండలంలోని దర్గాలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 16 గురువారం నుండి 18 శనివారం వరకు ఉర్సు ఉత్సవాలు జరుగుతయని, 16న గంధం, 17న దీపారాధన, మహాన్నదాన కార్యక్రమం, 18న కత్ముల్ ఖురాన్‌తో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ ఉత్సవాల నిర్వహణ కోసం వక్ఫ్‌బోర్డు ద్వారా 8.50లక్షలు మంజూరు అయ్యాయని, ఆ నిధులతో, దర్గా అలంకరణ, ఉత్సవాలకి వచ్చే భక్తుల కోసం మెరుగైన సదుపాయాలు కల్పించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దర్గా సిబ్బంది ముంతాజ్, ఆజాద్, దర్గయ్య, ఫెరోజ్ దర్గా ముజావర్లు పాల్గొన్నారు.



'జయముఖి' అధ్యాపకుల చేయూత

నవతెలంగాణ-చెన్నారావుపేట

జయముఖి కళాశాల విద్యార్థి కుటుంబానికి కళాశాల ఈసీఈ అధ్యాపకులు రూ.17వేల ఆర్థిక చేయూతను అందించారు.చిరుతం సాయిరాం జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతూ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కళాశాల అధ్యాపకులు సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని తల్లి, తమ్ముడిని జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ ఎస్‌కె మస్తాన్, మృతుని తోటి మిత్రులు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంధ్యారాణి, హమీద్ పాషా, మస్తాన్, సుకుమార్, కళ్యాణ్, శ్రీధర్, రమణ, ఉషారాణి, సుప్రియ, గౌతమి, రజిత, రాధిక, రవళి, వెన్నల కళాశాల, సంతోష్, స్నేహితులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం టీఎన్జీవో ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కంజర్ల భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా నాయకులు ఎండి ఇబ్రహీం మండల అధ్యక్ష ప్రధాన కార్యాదర్శి ముప్పిడి రమేష్, భూక్యా యాకుబ్, మండల నాయకులు మడూరి స్వామి ముద్దరిబోయిన వెంకటరమణ, భూక్యా చందర్, తాటికాయల మల్లయ్య, మాలోతు వీరభద్రు, చెన్న రవి, మహేష్ పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో వల్లందాసు కొమరమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను వడ్లకొండ గ్రామ సీనియర్ నాయకులు అత్తి కుమారస్వామి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ నరకుడు రవీందర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వల్లందాసు నరసయ్య,మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ కట్ట శ్రీనివాస్ వడ్లకొండ, గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లందాసు చిన్న రంగయ్య, వెంకటేశ్వర్లు, చిన్న కొమురయ్య ఐలయ్య, యాకయ్య, రవి నాగరాజు, చిన్న రాజకుమార్ పాల్గొన్నారు.



వర్గీకరణ బిల్లును వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, తక్షణమే వర్గీకరణ బిల్లును అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ధర్మయ్య డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రధాన కూడలిలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే లక్షల డప్పులు, వెయ్యిల గొంతుకలు కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు మా పోరాటం ఆగదని తక్షణమే వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు జిల్లా శ్రీనివాస్,బిజెపి ఎస్సీ మోర్చ నియోజకవర్గం కన్వీనర్ బొట్ల మధు, మాదిగ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొట్ల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, మాజీ ఎంపిటిసి దెబ్బేట యాలాద్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : ఎస్సీ వర్గీకరణ కోసం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు తాళ్ళ సునిల్ అన్నారు.సోమవారం వెయ్యి గొంతులు లక్ష డప్పులు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ల సునీల్ సూచన మేరకు చెన్నారావుపేట మండల కేంద్రంలో డప్పు కళాకారుల సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు అబ్బ దాసి యాకన్న ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఎస్‌పి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మేకల సదానందం, డప్పు కళా కారుల సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు అబ్బదాసి యాకన్న పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమాన్ని మాదిగ సమాజం అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ఒంటరి రాములు, సదిరం రాజు మేకల రాజు, మాదాసి కొమురయ్య జన్ను సాంబయ్య, గన్నారపు మల్లయ్య, మాదాసి సారయ్య బిక్షపతి, మేకల దయాకర్ సుంకరి రాజు, బిక్షపతి,రాకేష్ పాల్గొన్నారు.

మురుగు నీటికి దారేది ?



మురుగునీటి సమస్య పరిష్కారంలో అధికారులు విఫలం
భద్రకాళి చెరువు సమీపంలోని కానీల్లోకి వెళ్తున్న మురుగునీరు
కంపు వాసనతో స్థానికుల ఇబ్బందులు
అనారోగ్యం పాలవుతున్నామని పలు కాలనీవాసుల ఆవేదన

నవతెలంగాణ-వరంగల్

భద్రకాళి చెరువును శుద్ధి చేసేందుకు రెండు నెలల క్రితం చెరువులోని నీటిని మొత్తం తొలగించారు. గతంలో నగరంలోని రాజ్‌హోటల్, న్యూ శాయంపేట్, వన విజ్ఞాన కేంద్రం, దీనదయాల్‌నగర్ వంటి పరిసర ప్రాంతాల నుండి డ్రైనేజీ నీళు భద్రకాళి చెరువులోకి వెళ్లేవి. ప్రస్తుతం డ్రైనేజీ నీళ్లు భద్రకాళి చెరువులోకి రాకుండా అడ్డుకట్ట వేయడంతో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన మురుగునీరు భద్రకాళి చెరువు సమీపంలో ఉన్న పలు కాలనీల వైపు వెళ్లడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దోమలు ఈగలు విస్తృతంగా వ్యాప్తి చెందడంతో పాటు కాలనీలు కంపుకొట్టడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి భద్రకాళి చెరువును శుద్ధి చేయడానికి డిపిఆర్ సిద్ధం చేసిన అధికారులు భద్రకాళి చెరువులోకి వచ్చిన మురుగునీరుకు దారి మళ్లించడానికి చర్యలు తీసుకోకపోవడంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. మురుగు నీరు ఎటు వైపు మళ్లించాలనే ఆలోచన లేకుండా భద్రకాళి శుద్ధికరణ పనులు చేపట్టంపై అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భద్రకాళి చెరువులో నీటిని తీసేయడంతో చెరువంతా ఎండిపోయి ఎడారిలా దర్శనమిస్తుంది. కానీ సమీప కాలనీల్లో మాత్రం మురుగునీరు చేరి చెరువులా తలపించడం కొసమెరుపు. ఈ మురుగునీటిని ఎక్కడి మళ్లించాలనే ఆలోచన అధికారులకు ఉందా..లేక ప్రజల ప్రాణాలంటే లెక్క లేదా అనే ఆరోపణలు ప్రజల నుంచి బహిరంగంగా వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు భద్రకాళి చెరువు సమీపంలో ఉన్న కాలనీలలోకి మురుగునీరు రాకుండా అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



మురుగునీటి సమస్యను పరిష్కరించాలి

ఇండ్లలో ఉండలేకపోతున్నాం, మురుగునీటి సమస్యను పరిష్కరించాలని అభయాంజనేయస్వామి కాలనీ అధ్యక్షుడు పెరికారి శ్రీధర్‌రావు కాలనీ కమిటీ సభ్యులు తూములు రాంగోపాల్‌రావు, ఓమ ప్రకాశ్, శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. విధ ప్రాంతాల నుండి వచ్చిన మురుగునీరు భద్రకాళి చెరువులో గతంలో కలిసేది. చెరువును శుద్ధి చేయాలని మురుగునీరు చెరువులోకి రాకుండా అడ్డుకట్ట వేయడంతో ఆ మురుగునీరు భద్రకాళి చెరువులోకి కాకుండా వేరే మార్గాన్ని చూపక పోయేసరికి సమీప కాలనీల వైపు మురుగునీరు రావడంతో దుర్వాసన వెదజల్లుతుందన్నారు. అందువల్ల ఇళ్లలో ఉండలేకపోతున్నామని, ఇప్పటికైనా అధికారులు త్వరితగతిన మురుగు నీరు భద్రకాళి చెరువు సమీపంలోని కాలనీల లోకి రాకుండా చూడాలన్నారు. అభయాంజనేయ స్వామి కాలనీ, రుషినగర్ వంటి భద్రకాళికి సమీపంలో ఉన్న పలు కాలనీలలోకి మురుగు నీరు చేరి సముద్రాన్ని తలపిస్తున్నదని, కాలనీలో ప్రజలు ఒకవైపు దుర్వాసన మరోవైపు దోమలు ఈగల స్వైర విహారం చేయడంతో విష జ్వరాల బారిన పడుతున్నామని ఆరోపించారు. కంపు వాసనకు బయటికి రాలేకపోతున్నామని, సమీప కాలనీల వైపు మురుగునీరు రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

కమిషనర్ దృష్టికి తీసుకెళ్తాం : (శానిటేషన్ అధికారులు)

భద్రకాళి చెరువు శుద్దీకరణ చేయుటం కోసం భద్రకాళి చెరువులోని నీళ్లను తొలగించి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీరు చేరకుండా అడ్డుకట్ట వేయడంతో సమీప కాలనీల వైపు మురుగునీరు వెళుతున్నది వాస్తవమే. మురుగునీరు కాలనీలలోకి రాకుండా చర్యలు చేపట్టే విషయంలో బల్దియా కమిషనర్ దృష్టికి తీసుకెళ్తాం.కమిషనర్ సూచనల ప్రకారం కాలనీలలోకి మురుగునీరు రాకుండా చర్యలు చేపడతాం.

నూతన వ్యవసాయ విధానాన్ని వ్యతిరేకించండి

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకుడు బాలరాజు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన కార్పొరేట్ వ్యవసాయ విధానాన్ని వ్యతిరేకించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాచర్ల బాలరాజు పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయనందున నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా సోమవారం ఖిలా వరంగల్ పడమర కోట అంబేద్కర్ విగ్రహం ముందు రైతు సంఘాల నాయకులు ఒప్పంద పత్రాలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కనీసం మద్దతు ధర హక్కు చట్టం చేయాలని జాతీయ రైతు సంఘం నాయకుడు జగ్జీవన్ సింగ్ దలైవాలే 50రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మోడీ ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేసే సందర్భంలో రైతులకు క్షమాపణ చెబుతూ రైతు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర హక్కు చట్టం చేస్తామని ప్రకటించి ఇప్పటివరకు దాని ఊసే ఎత్తడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇదే విధానాలు కొనసాగిస్తే మళ్లీ దేశవ్యాప్తంగా ఆందోళన కార్య క్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఐయుకేఎస్ నాయకులు చిర్ర సూరి, భైరబోయిన ఐలయ్య, మైదం పాణి,ఇనుముల కృష్ణ, ఎండీ అక్బర్, సుద్దాల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనం కోసం పని చేసే పత్రిక నవతెలంగాణ

పీఏసీఎస్ చైర్మెన్ కొడగాని రాజేష్ ఖన్నా

నవతెలంగాణ-వర్ధన్నపేట

ప్రజా సమస్యలపై ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ అనుదినం జనం కోసమే నవతెలంగాణ పత్రిక ప్రజా సమస్యలపై స్పందించడం హర్షించదగ్గ విషయమని వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మెన్ కొడగాని రాజేష్ ఖన్నా అన్నారు. సోమవారం మండలంలోని ఇల్లందలో నవతెలంగాణ-2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవతెలంగాణ దినపత్రిక నిత్యం ప్రజా సమస్యలను వెలికితీస్తూ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కృషి చేస్తుందని కొనియాడారు. నవతెలంగాణ వర్ధన్నపేట నియోజకవర్గ విలేకరి మంచోజు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) వ్యవస్థాపకులు మిద్దపాక రవీందర్, రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తూల్ల కుమార స్వామి, మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి, రాయపురం కుమారస్వామి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పోశాల వెంకన్న, మాజీ ఎంపిటిసి గోడిశాల శ్రీనివాస్, జర్నలిస్ట్ మోడెం మాధవ్, విశ్వబ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్యక్షులు రాగి విశ్వరూప చారి, గ్రామ అధ్యక్షులు శంకపెల్లి కనుక చారి, గ్రామ పౌరులు పోషాల శ్యాంప్రసాద్, కుమార్ స్వామి, హరికష్ణ రాము, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో బాద ఉప్పలయ్య, నాంపల్లి రాజయ్య, నాంపల్లి దూడయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన లింగాల లక్ష్మీనారాయణ, నాంపల్లి లచ్చమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించి ఆర్థికసాయం చేశారు. అనంతరం కొంకపాక గ్రామానికి చెందిన గంధం సాయిలు మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలంలోని సోమ్లాతండాకు చెందిన యువరైతు భూక్య వెంకన్న ఆదివారం అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ క్రమంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సూర లింగయ్య, గుండె సమస్యతో బాధపడుతుండగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, గోపనపల్లి పార్టీ గ్రామ అధ్యక్షుడు మిట్టపల్లి నాగార్జున, కొంకపాక గ్రామ పార్టీ అధ్యక్షుడు పాష, మండల, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పశువుల అలంకరణ పోటీలు

నవతెలంగాణ-ఖానాపురం

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలో డివిజన్ స్థాయిలో పశువుల అలంకరణ పోటీలను శాంతి రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.. కాగా ఈ పోటీలలో మండల కేంద్రానికి చెందిన తండ్రి కూతుర్లు జటంగి రాజ్‌కుమార్, జటంగి రాజేశ్వరికి చెందిన గొర్రె పొట్టేళ్లకు ప్రథమ, ద్వితీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. వారికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతులమీదుగా బహుమతులు అందించారు. డివిజన్ స్థాయి పశువుల అందాల పోటీలలో పొట్టేళ్లను అందంగా అలంకరించడంతో పాటు, మొదటి రెండు బహుమతులు మండలానికి రావడంతో ప్రజలు వారిని అభినందించారు.



నేడు మకర సంక్రాంతి ప్రముఖుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మకర సంక్రాంతి పండుగ మంగళవారం జరుపుకోనున్న సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్కలతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కె.ఆర్ నాగరాజు, వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్యలు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి వేర్వేరు ప్రకటనలలో శుభాకాంక్షలు తెలిపారు.



గోదాదేవి కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలోని కోదండ రామాలయంలో సోమవారం గోదాదేవి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఎన్ఆర్ఐ, ప్రముఖ ప్రపంచ గుండె వైద్య నిపుణులు హనుమండ్ల రాజేందర్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణానికి గతంలో హనుమండ్ల లచ్చమ్మ రెండు ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చినట్లు వారు గుర్తు చేశారు. హనుమండ్ల రాజేందర్‌రెడ్డిని సైతం దేవాలయంలో కల్యాణ మండప నిర్మాణానికి విరాళాలు అందించాలని కోరగా.. ఆయన స్పందించి మండప నిర్మాణానికి తనవంతు సాయంగా 75శాతం ఖర్చును అందిస్తానని వెల్లడించినట్లు తెలిపారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో కప్పి సన్మానించారు. అనంతరం పాకాల సరస్సును సందర్శించి కట్టమీద నెలకొన్న కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, ఆలయ కమిటీ చైర్మన్ జీనుకాల సురేష్, కొట్టం నరసయ్య లతోపాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



మనిషిని ఉన్నతుడిగా తీర్చిదిద్దేది కవిత్వం

ప్రముఖ కవి, రచయిత, నవలాకారుడు వరంగల్ అన్వర్

నవతెలంగాణ-చెన్నారావుపేట

కవిత్వం మనిషిని ఉన్నతుడిగా తీర్చి దిద్దుతుందని ప్రముఖ కవి, రచయిత, నవలాకారుడు వరంగల్ అన్వర్ అన్నారు. సోమవారం కవి శిల్పా జగదీష్ ఇంటిలో ఏర్పాటు చేసిన పాఖాల కవుల వేదిక ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అమరుడు కవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కవిత్వం మనిషిని ఉన్నతుడుగా తీర్చి దిద్దుతందని, మనుషుల పట్ల ప్రకతి పట్ల ప్రేమభావాన్ని పెంపొందిస్తుందన్నారు. మనసులోని సున్నిత భావాలను మేలుకొలుపుతుందన్నారు. అలిశెట్టి ప్రభాకర్ సామాజిక బాధ్యత కలిగిన కవి అని అన్నారు. అలిశెట్టి ప్రభాకర్ చిన్న వయసులో మరణించినప్పటికీ ఈనాటి యువత చదవాల్సిన గొప్ప సామాజిక కవిత్వాన్ని రాశారని, చిన్న చిన్న పదాలతో గొప్ప భావాలను వ్యక్తం చేసిన కవి అని పేర్కొన్నారు. మినీ కవిత్వం పర్యాయపదం అలిశెట్టి ప్రభాకర్ అని విద్యార్థులకు సైతం సులభంగా అర్థమయ్యే రీతిలో తన కవిత్వం అందరినీ ఆశ్చర్యపరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కవులు కేతిరెడ్డి యాకూబ్ రెడ్డి, చిట్ల ప్రేమ్ కుమార్, పుచ్చ కుమారస్వామి, వడ్లకొండ దయాకర్, డా.తండ హరీష్, నాగేశ్వర్, తాటి హరీష్, సిద్ధ కుమారస్వామి, కార్తీక రాజు,ముదురు గౌతం, తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ బిల్లులు, డిఏలు విడుదల చేయాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-సుబేదారి

దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులు, అలాగే పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల ఐదు విడతల కరువు భత్యాలు వెంటనే విడుదల చేయాలని నల్గొండ- ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ అధ్యక్షతన టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో జరిగిన వరంగల్ ఉమ్మడి జిల్లా బాధ్యుల, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ చాలాకాలంగా రిటైర్ అయిన ఉపాధ్యాయుల బిల్లులు, ఉపాధ్యాయుల ముఖ్యమైన బిల్లులు, ఈ-కుబేర్‌లో చాలాకాలంగా పెండింగ్లో ఉన్నాయని బిల్లులు రాక చాలామంది ఉపాధ్యాయులు మానసిక వేదన అనుభవిస్తున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బిల్లులు ఉపాధ్యాయులు అకౌంట్లో జమ చేయాలని, ఉపాధ్యాయులు చాలాకాలంగా కోరుతున్న పెండింగ్ డిఏలను విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం, ఉపాధ్యాయ హక్కుల కోసం ఉపాధ్యాయులు అనేక సమస్యల కోసం గత ఆరు సంవత్సరాలుగా తాను పోరాటం చేస్తున్నానని, మండలి వేదికగా అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కొన్ని సమస్యలు పరిష్కరించామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న మరికొన్ని సమస్యల పరిష్కారం కోసం తనను మరోసారి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ మాట్లాడుతూ శాసనమండలిలో ఉపాధ్యాయుల పక్షాన ఉంటూ నీతిగా, నిజాయితీగా పోరాటం చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి శాసన మండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రంజిత్ కుమార్, సమ్మరావులు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్, వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్ సదానంద్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు విద్యాదేవి, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తూర్పాని సీతారాం, హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి కళ్యాణ మహోత్సవం

హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్ రెడ్డి కాలనిలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో 23వ ధనుర్మాసోత్సవం సందర్భంగా గోదాదేవి రంగనాధుల కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి-నీలిమా దంపతులు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, డివిజన్ అధ్యక్షులు గాండ్ల స్రవంతి, కునుమల్ల అనిత, దండబోయిన శ్రీకాంత్,కెరంగుల సురేష్, గుత్తికొండ సురేందర్, కొడిపాక గణేష్‌కుమార్, వరుణ్, అలయ ట్రస్టు సభ్యులు, అర్చకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వానికి, సమాజానికి వారధి నవతెలంగాణ దినపత్రిక

క్యాలెండర్‌ను ఆవిష్కరణలో వేలేరు ఎస్సై సురేష్

నవతెలంగాణ-వేలేరు

నవతెలంగాణ దినపత్రిక క్యాలెండర్‌ను వేలేరు ఎస్సై ఏ సురేష్ సోమవారం మండల కేంద్రం వేలేరులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజల సమస్యలు చేరవేసే విధంగా, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు అందజేయడంలో వారధిగా పత్రికలు పనిచేయాలని, ఆ దిశగా నవ తెలంగాణ దినపత్రిక కృషి చేస్తుందని తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయటంలో దిన పత్రికలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని, తెలుగు దినపత్రికలు ప్రతి ఒక్క జిల్లా కేంద్రం నుండి ప్రచురణ మొదలుపెట్టి, స్థానిక వార్తలను జిల్లా సంచికలలో ప్రచురించటంతో, ప్రజలకు పత్రికలు చేరువయ్యాయని అన్నారు. ముఖ్యమైన వ్యాసాలను అంతర్జాలంలో శాశ్వతంగా నిల్వ చేయాలని, చారిత్రక, విశ్లేషణ వ్యాసాల వల్ల పరిశోధకులకు చాలా ఉపయోగకరమని తద్వార సమాజ అప్రమత్తతకు ఉపయోగ పడుతందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ కుమారస్వామి, మల్లికుదుర్ల మాజీ ఎంపిటిసి బాల్నే వెంకటేశ్వర్లు, నవతెలంగాణ వేలేరు విలేకరి ఎం శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఓటుకు నోటు-ప్రగతికి చేటు

చైతన్య దీపిక పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఓటుకు నోటు-ప్రగతికి చేటు అని, ఓటును అమ్ముకోవద్దని, ఓటును కొనవద్దని భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు డాక్టర్ ఎండీ రాజ్‌మహ్మద్ అన్నారు .సోమవారం హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలో గ్రామ ప్రముఖులతో కలిసి ఆయన చైతన్య దీపిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్ మహ్మద్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సమర్థుడైన మంచి నాయకున్ని ప్రజలు ఎన్నుకోవాలని సూచించారు. ఈ పోస్టర్ ప్రధాన లక్ష్యం దేశంలో రాబోయే అన్ని ఎన్నికల్లో ఓటుకు నోటు తీసుకోకుండా సమర్థుడైన ప్రజలకు మేలు చేకూర్చే నాయకున్ని ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు యాదగిరి, రాజిరెడ్డి, సమ్మయ్య, ఆదిరెడ్డి, సాంబశివరెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆత్మకూర్

మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1999-2000 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థలు ఆదివారం పాఠశాల ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు. 25ఏండ్ల తరువాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఆనాటి ప్రధాన ఉపాధ్యాయులు పి ఆనంద్ కుమార్, ఉపాధ్యాయులు కిరణ్మయి, నిర్మలాదేవి, కనక దుర్గ, హైమావతీ, ఈశ్వరయ్య ,సాంబయ్య వేణుగోపాల్, సోమయ్య, వీరయ్య, ప్రతాప్, రాజేంద్రప్రసాద్, మోహన్‌రెడ్డి రమణాచారి, గోపాల్‌రెడ్డి,రామస్వామి, జనార్ధన్ రెడ్డి, కర్ణాకర్‌రావు, రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి,రవీందర్‌రెడ్డి,కేశవమూర్తి, శ్రీనివాస్‌లను పూర్వ విద్యార్థులు పూల గుచ్చాలుతో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రంలో విద్యార్థులు చిమ్మని దేవరాజు, భయ్యా తిరుపతి, కాడబోయిన రమేష్, పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-ఐనవోలు

కొండపర్తి గ్రామంలోని ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 35మంది మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. వీరిలో మొదటి బహుమతి కట్కూరి శ్రీవిద్యకి దాత కట్కూరి శ్రావణ్ రూ1516, రెండవ బహుమతి తాళ్ల పెల్లి శ్వేతకి దాత కట్కూరి చంద్రమౌళి 1016, మూడవ బహుమతి మంద స్రవంతికి దాత కీర్తిశేషులు గద్దల మోహన్ తరపున సజీవన్ 516 అందజేశారు. స్పెషల్ బహుమతులు మాదాసు అనుజకి దాత కట్కూరి రాజు పెయింటింగ్ అధ్యక్షులు 516, కట్కూరి స్మార్టీకి దాత గద్దల బజ్జీవన్ గారు516అందచేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సలేటెన్సీ బహుమతిగా ఒక్కొక్కరికి టిఫిన్ బాక్సులు దాత కట్కూరి అశోక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు కట్కూరి రజనీకాంత్, ప్రధాన కార్యదర్శి పోలేపాక రాజేష్, కోశాధికారి కట్కూరి వంశీ, యువజన సంఘం మాజీ అధ్యక్షులు, మాజీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు

మండల పరిధిలోని రాంనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బోయినపల్లి లక్ష్మీనరసింహారావు మృతి పట్ల ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సంతాపం వ్యక్తం చేస్తూ వారి నివాసానికి వెళ్లి వారి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్ రావు, మండల అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, అనిమిరెడ్డి కష్టారెడ్డి సేవదళ్ జిల్లా అధ్యక్షుడు నకరకంటి మోహన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యకర సాంబయ్య, గ్రామ నాయకులు బొమ్మినేని బుచ్చిరెడ్డి, రాకేష్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును రక్షించాలి

యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) హన్మకొండ జిల్లా కార్యదర్శి టీ ఉప్పలయ్య

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని అక్కంపేట గ్రామంలో సోమవారం యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధం గ్రామ కమిటీ సమావేశం గ్రామ అధ్యక్షుడు సిలివేరు సాంబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు అనుబంధం హనుమకొండ జిల్లా కార్యదర్శి టీ ఉప్పలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా నిర్వహించే సహజ మరణం, యాక్సిడెంట్, యాక్సిడెంటల్ డెత్, స్కీములను ఇప్పటి వరకు ప్రభుత్వమే నిర్వహించేది. కానీ ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిఓసిలో అవినీతి జరుగుతుందనే పేరుతో, క్లైముల నిర్వహణను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టాలని, సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయాలనే కుట్రతో టెండర్స్ కూడా పిలిచే ప్రయత్నం చేశారు. దీనివలన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం అసలు ప్రయోజనం దెబ్బతింటుందని, క్లైముల నిర్వహణ మొత్తం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు, తెలంగాణ ప్రభుత్వం ద్వారానే నిర్వహించాలని సీఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి అడ్డుకోవడం జరిగిందని, ప్రస్తుతం ఆ నిర్ణయాన్ని ఉప సంహరించుకుందని ఇది కార్మికుల విజయమని అన్నారు. భవన నిర్మాణ కార్మికులందరూ బోర్డులో చేరి లేబర్ కార్డులను పొంది, లేబర్ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేయబడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉప్పలయ్య సూచించారు. ఇసుక, సిమెంటు, ఐరన్ లాంటి సరుకుల ధరలు ఫలితంగా పెరగడం వలన భవన నిర్మాణాలు జరగటం లేదని, దానివలన భవన నిర్మాణ కార్మికులకు పని దొరకడం లేదని, ఫలితంగా భవన నిర్మాణ కార్మికులు పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసం ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్టుగా భవన నిర్మాణదారులందరికీ ఇసుకను ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు, ఇతర నిర్మాణాలన్నింటిని భవన నిర్మాణ కార్మికుల చేత నిర్మించాలని, తద్వారా వారికి ఉపాధి కలుగుతుందని ఆయన అన్నారు. వెంటనే ప్రభుత్వం ఇసుకను ఫ్రీగా సప్లై చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల రవి, యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు సిలివేరు సాంబయ్య, కార్మికులు పాల్గొన్నారు.

కడిపికొండ పై ఓవర్ బ్రిడ్జిని మరమ్మతు చేయాలి

సీపీఐ(ఎం) కాజీపేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కాజీపేట బాపూజీ నగర్‌లోని కడిపికొండ పై ఓవర్ బ్రిడ్జిని తక్షణమే మరమ్మత్తు చేయాలని సీపీఐ(ఎం)కాజీపేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య డిమాండ్ చేశారు.సోమవారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడిపికొండ బ్రిడ్జి నిర్మాణం చేసి చాలా ఏండ్లు అయిందని,బ్రిడ్జి నాణ్యత లోపించి వర్షపు నీటి వలన, భారీ వాహనాలు వలన నిత్యం వందలాది వాహనాల రాకపోకల వలన బ్రిడ్జి పైభాగం మొత్తం కొట్టుకొని పోయి చాలాచోట్ల బ్రిడ్జి నిర్మాణానికి వాడిన ఇనుప చువ్వలు బయటికి కనబడుతున్నాయని తెలిపారు. బ్రిడ్జి పైనుండి అనేక వాహనాలు ప్రయాణిస్తుంటాయని, ఖమ్మం, వరంగల్, కడిపికొండ, బట్టుపల్లి, తరాలపల్లి, అమ్మవారిపేట, గ్రామాల ప్రజలు ఈ బ్రిడ్జి గుండా ప్రయాణిస్తుంటారని అన్నారు. నేడు బ్రిడ్జి నాణ్యత లోపించి భారీ వాహనాలు ఆ బ్రిడ్జి గుండా వెళ్లేటప్పుడు ప్రకంపనలు వస్తున్నాయని, ఏ క్షణమైనా ఆ బ్రిడ్జి కూలడానికి సిద్ధంగా ఉందని, బ్రిడ్జి కింది నుండి రైల్వే మార్గం ఉండడం వలన అలా జరిగితే భారీ ప్రమాదం సంభవిస్తుందని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి ఆ బ్రిడ్జి మరమ్మతులు చేపట్టి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలను రక్షించాలని అన్నారు. లేకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, చంటి రవి పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్

నవతెలంగాణ-హసన్‌పర్తి



కార్యకర్తలను, వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హసన్‌పర్తి మండలం బైరాన్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ములకలపల్లి కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా పార్టీ సభ్యత్వ బీమా రూ.2లక్షలు మంజూరి కాగా చెక్కును దాస్యం వినయ్ భాస్కర్ వడ్డేపల్లి ఇంటి వద్ద సోమవారం బాధిత కుటుంబ సభ్యులు కుమారస్వామి భార్య సవితకు అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. పార్టీకి బలం కార్యకర్తలే అని, పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకొని ఉన్న వారికి మంచి రోజులు వస్తామని అన్నారు. పార్టీ కార్యకర్తల కష్టసుఖాలు తెలిసే ప్రమాద బీమా సౌకర్యాన్ని ఉచితంగా కల్పించిందని వివరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్, బైరాన్‌పల్లి మాజీ సర్పంచ్ కుందూరు సాంబరెడ్డి,బిఆర్ఎస్ నాయకులు బైరి మధుకర్‌రెడ్డి, ములకలపల్లి జయశంకర్, గోగుల శ్రీనివాస్, జట్టి రాజేందర్, పిడుగు రాజేందర్, యాదగిరి, శివకుమార్, యాకుబ్ పాషా పాల్గొన్నారు.

రేగూరి చంద్రయ్య మరణం తీరని లోటు

సంతాపం వ్యక్తం చేసిన పిఆర్‌టియు

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా



హన్మకొండ జిల్లా పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు రిటైర్డ్ ఆర్మీ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ రేగూరి చంద్రయ్య(98) అనారోగ్యంతో భాధపడుతూ సోమవారం మృతి చెందాడు. ఆయన నిజాం కాలంలో వారు రజాకార్లతో పోరాటం చేసిన ఘనత సాధించాడు. చంద్రయ్య కుమారుడు సుభాకర్‌రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పి.ఆర్.టి.యు అధ్యక్షుడిగా పని చేస్తున్నారు. స్వగ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో పీఆర్‌టీయూ నాయకులు పాల్గొని చంద్రయ్యకు పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. దామోదర్‌రెడ్డి, కరీంనగర్ నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల ఉపాధ్యాయ శాసన మండలి అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు మండల తిరుపతిరెడ్డి, వేం యాకూబ్‌రెడ్డి, యం.డి గఫార్, భూపాల్‌పల్లి జిల్లా సీఎంఒ సామల రమేష్, కుసునపు కిరణ్‌కుమార్, మల్హార్ మండల విద్యాధికారి లక్ష్మణ్ బాబు,మొగుళ్లపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిళి విజయపాల్‌రెడ్డి, రాష్ట్ర జిల్లా, మండల భాధ్యులు మండల రవీందర్‌రెడ్డి, కుసుమ కృష్ణమోహన్, కామిడి సతీష్‌రెడ్డి, కొమ్ముడి లక్ష్మారెడ్డి, మోడెం రాజేందర్ బాబు, దుస్స సదాకర్, రవీందర్, కొమిరెడ్డి మధుకర్‌రెడ్డి, కుసుమ వెంకటేశ్వర్లు, బిళ్ళ రఘునాథ్‌రెడ్డి, హరి ప్రసాద్,పాకాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాపని విశ్వనాథం దంపతుల స్మారక క్రీడోత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూరు

భోగి,మకర సంక్రాంతి, కనుమ పర్వదినాలను పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలో పాపని విశ్వనాథం లలిత దంపతుల స్మారక క్రీడోత్సవాలను వారి కుమారుడు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్ వాలీబాల్ కబడ్డీ పోటీలను నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాంగణంలో క్రీడాకారులకు క్రీడా వస్తువుల అందజేసి ఆటలను ప్రారంభించారు. సోమవారం వాలీబాల్ క్రీడలు జరుగగా మంగళవారం కబడ్డీ ఆటలు జరుగుతాయని, విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు, మంగళవారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ అంకుష్, రేవూరి ప్రవీణ్‌రెడ్డి, రేవూరి సంపత్‌రెడ్డి, బాస బోయిన సాగర్, బాస బోయిన పైడి, నత్తి సుధాకర్, రవిందర్ కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీల వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు రవి మాదిగ

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎస్సీల వర్గీకరణ న్యాయమైన కోర్కె అని, వర్గీకరణతోనే మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని ఎంఎస్పి రాష్ట్రనాయకులు పుట్ట రవి మాదిగ అన్నారు. సోమవారం మండలంలోని అనంతసాగర్, ముచ్చర్ల, సిద్ధాపూర్, సూధనపెల్లి, జయగిరి, నాగారం గ్రామాలలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరగబోవు వెయ్యిల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనకై మాదిగ డప్పు కళాకారుల నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవి మాదిగ మాట్లాడారు. ఈ నెల 20న హనుమకొండలో జరగబోవు సన్నాహక సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ డప్పులతో వచ్చి సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీపి నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగలు పాల్గొన్నారు.



అలుగుబెల్లి నర్సిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరొకసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరుతూ సోమవారం మడికొండలో నిర్వహించిన ప్రచారంలో టీఎస్ యుటిఎఫ్ హన్మకొండ జిల్లా కార్యదర్శి చుంచుకాల లింగారావు, టి సుధాకర్, దూపటి నవీన్ కుమార్, రాజేంద్రప్రసాద్ కోరారు. సోమవారం నర్సిరెడ్డి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండగ రోజు ప్రచారం పండగలా చక్కటి స్పందనలతో విజయవంతంగా నిర్వహించినట్టు తెలిపారు.



కొత్తకొండ జాతరలో సందర్శకుల సందడి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

కొత్తకొండ వీరభద్రస్వామి జాతరలో సోమవారం సందర్శకుల సందడి నెలకొంది. పెద్ద సంఖ్యలో సందర్శకులు క్యూ లైన్‌లో నిలబడి వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌గుప్తా ఆధ్వర్యంలో సందర్శకులకు ఇబ్బందులు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హుజురాబాద్, వరంగల్ ఆర్టీసీ డిపోల బస్సులు సందర్శకులను ఎప్పటికప్పుడు చేరవేస్తున్నాయి. కాజీపేట ఏసిపి తిరుమల్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన సందర్శకులు సమీపంలోని గుట్ట పరిసర ప్రాంతంలో సేదా తీరారు. సందర్శకులకు త్వరితగతిన దర్శనం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈవో కిషన్‌రావు తెలిపారు.



ఐనవోలు జాతరలో ఎమ్మెల్యే పర్యవేక్షణ

నవతెలంగాణ-ఐనవోలు

మండలంలని ఐనవోలు మల్లికార్జునస్వామి జాతరలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టెస్కాబ్ చైర్మెన్ మార్నెని రవీందర్‌రావు సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాతరను పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా జాతరకు వచ్చిన భక్తులను జాతరలోని వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ప్రజా ప్రతినిధులు


మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు, భోగి పర్వదినం సందర్భంగా సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ-వరదరాజేశ్వరరావు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు అతిథులకు ఆలయ కమిటీ సభ్యులు, ఈవో, పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ రవీందర్ రావు ప్రజా ప్రతినిధులకు కండువాకప్పి సన్మానించి డిసిసిబి, టీజీ క్యాబ్ బ్యాంక్ డైరీలు, క్యాలెండర్లు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పతంగుల వలె మనసు స్వేచ్ఛ కలిగి ఉండాలి

పతంగుల పండుగలో ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-సుబేదారి

పతంగుల వలె మన మనసు కూడా స్వేచ్ఛ కలిగి ఉండాలని పతంగుల పండుగలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు.సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని,భోగి భాగ్యాలు, సంక్రాంతి సంబరాలు, కనుమ కృప కటాక్షాలు అందరికీ ఉండాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందం రెడ్డి, నీలిమా దంపతులు అన్నారు. సోమవారం నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్ట్స్ అండ్ సిన్స్ కాలేజ్ మైదానంలో ఏర్పాటు చేసిన పతంగుల పండుగ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.స్థానిక ప్రజా ప్రతినిధులతో,చిన్నారులతో కలసి సరదాగా పతంగులను ఎగురవేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో అభివద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల అమలు జరుగుతున్నదని తెలిపారు. ప్రతియేటా నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పతంగులను పంపిణీ చేసి, విచ్చేసినా వీక్షకులకు,పిల్లలు సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక 49 డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



పశువుల అపహరణ

నవతెలంగాణ వేలేరు

మండలంలోని మల్లికుదుర్ల గ్రామానికి చెందిన మూడికె సిద్ధులుకు చెందిన నాలుగు పశువులు, బట్టు పరమేష్‌కు చెందిన ఒక లేగ దూడను ఆదివారం అర్ధరాత్రి వ్యవసాయ దొడ్డి నుండి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకెళ్లారు.ఉదయం గమనించిన రైతులు వేలేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

భూపాలపల్లి వాసి హర్షినికి జగత్ విఖ్యాత అవార్డు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్
భూపాలపల్లి వాసి హర్షినికి జగత్ విజేత అవార్డు లభించింది. ఆదివారం ఖమ్మం భక్త రామదాసు ఆడిటోరియంలో స్వరమాధురి కల్చరల్ అకాడమీ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి జాతీయ ఉత్సవాలలో భూపాలపల్లికి పట్టణానికి చెందిన దుప్పటి శోభన్‌బాబు నవ్య దంపతుల కుమార్తె హర్షిని జాతీయ స్థాయిలో పాల్గొని జగత్ విఖ్యాత అవార్డు పొందారు. ఈ సందర్భంగా కవులు, కళాకారులు, ముఖ్య అతిధులు హర్షినిని అభినందించారు. ఈ కార్యక్రమం నిర్వహించిన ఇసనపల్లి నగేష్, వేల్పుల వెంకటేష్, నృత్య గురువైన నానీ మాస్టర్ లకు ఈ సందర్భంగా హర్షిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

పాత రామాలయ పూజారి సాంబమూర్తి మృతి



నవతెలంగాణ -తాడ్వాయి
మండలంలోని కాటాపూర్‌లో గతంలో పాత రామాలయం ఉన్నప్పుడు రామాలయ పూజారిగా విధులు చేసిన మోతుకూరి సాంబమూర్తి (90) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతిచెందాడు. ఆయన పాత రామాలయం ఉన్నప్పుడు శ్రీరామునికి సుదీర్ఘ సేవ చేశారు. అంతేకాకుండా ఆయన 40, 45 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూడా పనిచేశారు. ఒకానొక సందర్భంలో కాటాపూర్ గ్రామపంచాయతీకి వార్డు మెంబర్ గా ఎలక్షన్ లో పోటీలో నిలబడి కుర్చీ గుర్తు రాగా, గ్రామంలో కట్టెతో నిర్మించిన కుర్చీ నెత్తిపై ఎత్తుకొని ఆయన వార్డులో ఎన్నికల్లో వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. ఆయన స్వగ్రామం కాటాపూర్‌లో మృతి చెందడంతో గ్రామంలో విషాయాలు అలుముకున్నాయి. ఆయన ఇంటి వద్దనే ఇదే రోజు దహన సంస్కారాలు నిర్వహించారు. ఆయనకు భార్య, వికలాంగుడైన కుమారుడు కూతుర్లు ఉన్నారు.

ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి
భూపాలపల్లి జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తెలుగువారి సంస్కృతీసాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అన్నారు. ఈ పండుగ అందరి కుటుంబాలల్లో భోగ భాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలతోపాటు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంక్రాంతి పండుగ నాంది పలుకుతోందన్నారు. కాగా, సంక్రాంతి కానుకగా రైతు భరోసాతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతున్నదని తెలిపారు. ఈ మూడు హామీలను ఈనెల 26 నుంచి అమలు చేస్తామని ఇప్పటికే సీఎం ప్రకటించారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

క్రీడాకారులకు దుస్తులు అందజేత



నవతెలంగాణ-చిట్యాల
మండల కేంద్రంలోని క్రికెట్ క్రీడాకారులకు సంక్రాంతి పండగను పుర స్కరించుకొని క్రికెట్ దుస్తులను సోమవారం చిట్యాల పీఏసీఎస్ డైరెక్టర్ గంగాధర స్వప్న రాజు అందజేశారు. క్రీడాకారులకు నిత్యం అందుబాటులో ఉం టామని అన్నారు. క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో యువత ముందుండాలని కోరారు. ము లుగులో జరగబోయే ఉమ్మడి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే చిట్యాల టీమ్‌కు 15 మంది క్రీడాకారులకు క్రీడాదుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల క్రీడాకారులు వేల్పుల రాజ్ కుమార్, మాటూరి లవన్ బాబు, బండి రాజు, బైరం శివ క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ



నవతెలంగాణ-గణపురం
గణపురం మండల కేంద్రానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు కీ.శే గాజర్ల రఘుపతిగౌడ్ జ్ఞాపకార్థం వారి తనయుడు బీఆర్ఎస్ జిల్లా యూత్ నాయ కుడు గాజర్ల చింటూగౌడ్ సోమవారం టిషర్ట్స్ పంపిణీ చేశారు. అనంతరం గణపురం క్రికెట్ టీం తరుపున వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో క్రికెట్ టీం సభ్యులు నిమ్మ సురేందర్, తాళ్లపల్లి సాయి వర్ధన్, ఇమ్రాన్. వాజిత్, ముజ్జు, సోను, రోహన్, బబ్లు,తాళ్లపల్లి శివ, అఖిల్, వొంకుడోతూ గణేష్, కార్తీక్, రాపర్తి సాయిరాం, రాజు, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం




నవతెలంగాణ-మహదేవపూర్
మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో సంక్రాంతి పర్వదిన సంద ర్భంగా మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరవు స్మారక వాలీ బాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోట రాజబాబు పాల్గొని మాట్లాడారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం తోపాటు శారీరకంగా దృఢంగా ఉంటారని అన్నారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా ఉండేందుకు క్రీడలు దోహద పడతాయని అన్నారు. అందరూ సమైక్య భావనతో ఆడి క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు అస్సర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు, మండల యూత్ అధ్యక్షులు నగేష్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు సమ్మయ్య, పవన్‌శర్మ, సత్యనారాయణ, నిర్వాహకులు ఇమ్రాన్, బన్నీ, శ్రీకాంత్, అంజి పీఈటీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ కారుల సమావేశం



నవతెలంగాణ-మహదేవపూర్
మహాదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ ఉద్యమ కారుల సమావేశం జరిగింది. మాజీ జెడ్పిటిసి భర్త, ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పది సంవత్స రాలు అయినా తెలంగాణ ఉద్యమ అమరవీరులకు సంక్షేమ పథకాలు రాలేదని, ఉద్యమంలో కేసులు నమోదైన వారికి పెన్షన్స్ రాలేదని అన్నారు. ఇప్పటికైనా ఉద్యమకారులు ఐక్యంగా మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులు సమావేశాలు పెట్టక పోవడం విచారకరం అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు

విజేతలకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-మహదేవపూర్
రాపల్లికోట గ్రామంలో సంక్రాంతి సందర్భంగా మన ఊరు- మన ఆట లు కార్యక్రమంలో భాగంగా సోమవారం ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వ హించారు. పోటీలో పాల్గొన్న వారికి న్యాయ నిర్ణేతలు, హెచ్ఎం మొండ య్య, కాటారం కస్తూర్బా హాస్టల్ స్పెషల్ ఆఫీసర్ సల్ల సునిత బహుమతులు పంపిణీ చేశారు. మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినం దుకు ధన్యవాదాలు తెలిపారు. దాతలు కాట్రేవుల నవీన్ యాదవ్, కాటమైనా దేవరాజ్ యాదవ్, బల్ల సంతోష్ అప్పల ఐలయ్య యాదవ్ బహుమతులకు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజీ ఉప సర్పంచులు బట్టి శ్రీశైలం యాదవ్, బొగ్గుల తిరుపతి యాదవ్, కాట్రేవుల లక్ష్మీనారాయణ యాదవ్, రతీష్ యాదవ్, పంచిక దేవేంద్రయాదవ్, అఖిల్‌యాదవ్ పాల్గొన్నారు

ముగ్గుల పోటీలు...బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-మల్హర్‌రావు
సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాలతో మండలంలోని ఆన్‌సాన్ పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ గుగులోతు జగన్ నాయక్,నాచారం గ్రామంలో పలువురు ఆధ్వర్యంలో మహిళలు, బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహిం చారు. మహిళలు, బాలికలు వేసిన రంగురేగుల ముగ్గులు పలువురిని అల రించాయి. పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

సీఐ, ఎస్ఐ దంపతుల పూజలు



నవతెలంగాణ-గణపురం
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పౌర?మి సోమవారం సందర్భంగా భూ పాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, మమత దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకు లు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. రుద్రాభిషేకంలో సిఐ నరేష్ కుమార్ గౌడ్, ఎస్ఐ రేఖ అశోక్ మమత దంపతులు పాల్గొన్నారు. అనంతరం అర్చకులు నాగరాజు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు.

తెలుగు సంస్కృతీసాంప్రదాయాలను గౌరవించాలి

- మహిళలు అన్ని రంగాలలో రాణించాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్
- కారల్ మార్క్స్ కాలనీలో ముగ్గుల పోటీలు





నవతెలంగాణ-భూపాలపల్లి
పండుగలు మన సంస్కృతీ,సాంప్రదాయాలకు ప్రతీక అని, తెలుగు సంస్కృతి,సాంప్రదాయాలను ప్రతిఒక్కరూ గౌరవించి ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. సంకాంత్రి పండుగను పురస్కరించుకొని సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగుల రంగవల్లులు, బొమ్మలు, భోగి మంటలతో అత్యంత తెలుగుదనం ఉట్టి పడేలా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒకప్పుడు అడవిలో కారల్ మార్క్స్‌కాలనీ ఏర్పాటుకు సీపీఐ ఎంతో శ్రమించిందన్నారు. నాటి ఫలితమే నేడు ఈ పండుగ ఆనందంగా జరుపుకోవడమని తెలిపారు. త్వరలోనే ఇక్కడ ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆరు సంవత్సరాలుగా ఏటా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇండ్ల ముందు రంగవల్లుతో వేసే ముగ్గులు సాంప్రదాయానికి ప్రతీకలే కాకుండా మహిళలకు ఆరోగ్యాన్ని సైతం పెంపొందిస్తాయని తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలను గౌవించుకుంటూ ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా క్రీడల్లో, చదువుల్లో, రాజకీయాల్లో మహిళల పాత్ర ముఖ్యమైందని అన్నారు. వారి ప్రతిభను చాటి చెప్పేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ పండుగ ద్వారా సకల శుభాలు కలుగాలని ఆకాంక్షించారు. ముగ్గుల పోటీలు నిర్వహించిన క్యాతరాజు సతీష్ దంపతులను అభినందించారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో నిత్యం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జిల్లా ప్రజలకు భోగి, మకర సంకాంత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులుగా చీరలు పంపిణీ చేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరిని ప్రోత్సహించేలా కన్సోలేషన్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సొత్తుకు ప్రవీణ్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు చంద్ర మౌళి, వేముల శ్రీకాంత్ ,జోసెఫ్, మాజీ కౌన్సిలర్ రేగుల రాకేష్, డీహెచ్‌పీఎస్ జాతీయ సమితి సభ్యులు పొన్నగంటి లావణ్య, సీపీఐ 25వ వార్డ్ సహాయ కార్యదర్శి యాకూబ్‌పాషా, తిరుపతి, పల్లెల రజిత, నాగచందనతో పాటు కాలనీ పెద్దమనుషులు తిరుపతిరెడ్డి, పల్లెర్ల రాజు, శ్రీధర్, స్వామి, మహేష్, నిరంజన్, తిరుమల చారితోపాటు సుమారు 250మంది మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి అగమ్యగోచరం

- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్



నవతెలంగాణ - ములుగు
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం చేసే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదన్నారు. వ్యవసాయ పంట విస్తీర్ణం పెరిగిన రైతుల ఆదాయం మాత్రం అంతకుఅంతకు పడిపోతుందని అన్నారు. కొన్ని చోట్ల దొడ్డు వడ్ల సేద్యం చేయడంతో బోనస్ నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో 3లక్షలకు పైగా రైతులు దాదాపు 47.01మెట్రిక్ టన్నుల ధాన్యం పండించగా 28.21 దొడ్డు వడ్లు, 18.78 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం పండించారని అధికారులు లెక్కలు చెబుతున్నాయన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ.939 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇవాల్సి ఉండగా రూ.591 కోట్ల ఇచ్చి చేతులు దులుపుకుందని ఆరోపించారు. పెండింగ్ బోనస్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి రైతులకు సన్న వడ్లు సాగు గురించి అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం 33 రకాల సన్న వడ్లు కాకుండా మరికొన్ని సన్న వడ్లుకు బోనస్ ఇవ్వాలని అన్నారు. అర్హులందరికి రూ.2లక్షల రుణమాఫీ ఇవ్వాలన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. మండల అధ్యక్షుడు పాలెపు శీను, ఆదిరెడ్డి, అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లోనైపుణ్యం ప్రదర్శించాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ
యువత క్రీడలపై పట్టు పెంచుకోవాలని నైపుణ్యం ప్రదర్శించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీ నరసింహారావు, ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఏటూరునాగారం బ్లూ వారియర్స్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ క్రీడల్లో జిల్లాలోని ఆయా మండలాల నుండి మొత్తం 16 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారావు, తాజుద్దీన్ పాల్గొని క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. నేటి ఓటమే రేపటి గెలుపునకు నాంది అన్నారు. ఓటమిపాలైన క్రీడాకారులు నిరుత్సాహం చెందొద్దన్నారు. యువత చదవుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. క్రమ శిక్షణతో విద్యాభ్యాసం చేస్తూనే క్రీడల్లో రాణించాలని సూచించారు. డ్రగ్స్‌ని నిర్మూలిద్దాం అని, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యపానం వ్యసనాలతో జీవితాలు నాశనం అవుతాయన్నారు. ఎవరికైనా డ్రగ్స్, గంజాయి సమచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలన్నారు. డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో కళాశాల విద్యార్థులు ముందు ఉండాలని, ప్రజలను, యువకులను చైతన్యం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కాకుల మర్రి ప్రదీప్‌రావు, నిర్వాహకులు తరుణ్, సాయి, క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-టేకుమట్ల
టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామంలో యువసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా ముగ్గులు వేసేందుకు ముందుకు వచ్చి ముగ్గులు వేశారు. గెలుపొందిన వారికి నవ చైతన్య స్కూల్ ప్రధానోపాధ్యాయులు ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్తులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



పేదలకు అండగా సర్వర్ ఫౌండేషన్ : సభ్యులు

నవతెలంగాణ - ములుగు
నిరుపేద బాధిత కుటుంబాలకు సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ అండగా ఉంటుందని సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు అన్నారు. ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి చెందిన రేణుకుంట్ల దేవక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు సోమవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో సర్వర్ చారిటబుల్ ట్రస్టు , ఫౌండేషన్ సభ్యులు మామిడిపెల్లి రమేష్, లావుడ్య సుబ్రాం, చంటి అనిల్, అజీజ్ పాషా,మహేష్, శ్రీమాన్, నగేష్,రాజేష్, శ్రీకాంత్,తదితరులు ఉన్నారు.



క్రీడా నైపుణ్యం వెలికితీసేందుకు క్రీడలు

- సీఐ బండారి కుమార్

నవతెలంగాణ-వెంకటాపురం
గిరిజన యువకుల్లో క్రీడానైపుణ్యం వెలికి తీసేందుకు క్రీడలు దోహద పడతాయని సీఐ బండారి కుమార్ అన్నారు .సోమవారం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అలుబాకలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. సీఐ కుమార్ హాజరై పోటీలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, మనో ధైర్యం కలుగుతుందని అన్నారు. క్రీడల్లో మెరుగైన ప్రదర్శన చేసి భవిష్యత్తులో ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. నేటియువత క్షణికావేశంలోనై ప్రాణాలు తీసుకోవద్దని సూచించారు. వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం కమిటీకి ధన్యవాదములు తెలిపారు. క్రీడాభిమానులకు క్రీడాకారులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులు దుగ్గి చిరంజీవి, దామోదర్, సంఘం మండల కార్యదర్శి ఇర్ప శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జ్ఞానం వాసు కుమ్మరి శ్రీను, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు నరసింహ చారి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ, తెలంగాణ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సోడి అశోక్, పవన్, నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.



సెంట్రల్ లైటింగ్ సమస్య పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్

నవతెలంగాణ-గోవిందరావుపేట
మండలంలో వ్యాపార కేంద్రమైన పసర గ్రామంలో జాతీయ రహదారి వెంట సెంట్రల్ లైటింగ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ డిమాండ్ చేశారు. పస్రాలోని పార్టీ కార్యాలయంలో సోమవారం గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి నాగరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజేష్ హాజరై మాట్లాడారు. నెల రోజులుగా లైట్లు లేకపోవడంతో ప్రజలు, వ్యాపారస్తులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఆర్అండ్‌బి గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం సరికాదని, సమస్యను పరిష్కరించాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి సోమల్లారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆగిరెడ్డి, పొదిల్లా చిట్టిబాబు, పీఏసీఎస్ డైరెక్టర్ సప్పిడి ఆదిరెడ్డి, మండల నాయకులు అంబాల మురళి, ఖ్యాతం సూర్యనారాయణ, ముమ్మడి ఉపేంద్ర చారి, జిట్టబోయిన రమేష్, బుర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పిల్లలను.. తల్లిదండ్రులు గమనించాలి

- ఎస్ఐ అచ్చ కమలాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట
పాఠశాలలకు సెలవు రోజులు అయినందున తల్లిదండ్రులు వారి పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలని, ఊహించని ప్రమాదాలను నివారించుకోవాలని పస్రా పోలిస్‌స్టేషన్ ఎస్ఐ అచ్చ కమలాకర్ అన్నారు. సోమవారం స్టేషన్ నుండి ఎస్ఐ కమలాకర్ పిల్లల తల్లిదండ్రులకు పలు సలహాలు సూచనలు చేశారు. పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. లేదంటే లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని అన్నారు. పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని, ఈత నేర్పించాల్సిన అవసరమైతే పెద్దవారు స్వయంగా వారికి తోడుగా వెళ్లాలని అన్నారు. బాలలకు బైక్‌లు ఇవ్వవద్దన్నారు. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలన్నారు. పిల్లలకు ఆసక్తి గల అంశాలపై అవసరమైన శిక్షణ ఇప్పించాలని సూచించారు.

ఘనంగా భోగి పండుగ వేడుకలు



నవతెలంగాణ-గోవిందరావుపేట
మండల వ్యాప్తంగా ముగ్గుల పండుగ అయిన భోగి పండుగను మండల ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజాము నుండి మహి ళలు వాకిళ్లను ఊకి చల్లి గొబ్బెమ్మలను పెట్టి ముగ్గులు వేసి రంగులు అద్ది ముం గిళ్లను చక్కగా అలంకరించారు. ముగ్గులలో హ్యాపీ భోగి అంటూ రాసి శుభాకాం క్షలు తెలియజేశారు. యువతులు పిల్లలు ముగ్గులు వేయడంలో పోటీపడ్డారు. కొన్నిచోట్ల యువజన సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.



క్రీడా నైపుణ్యతను పెంపొందించుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

డీవైఎఫ్ఐ, ప్రజానాట్యమండలి గ్రామ కమిటీలు సంయుక్తంగా మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. గత 40 సంవత్సరాల నుండి గ్రామంలో క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ యువత క్రీడలో పాల్గొని మంచి మార్గంలో నడవాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకని అన్నారు. అనంతరం క్రీడాకారులకు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు తోడంగల ఐలయ్య, గట్ల మల్లారెడ్డి, కుర్ర ఉప్పలయ్య, మంద మహేందర్, కత్తుల రాజు, డీవైఎఫ్ఐ ప్రజానాట్యమండలి గ్రామ కార్యదర్శిలు నీరటి సంపత్, లింగనబోయిన శ్రీకాంత్, శాఖా కార్యదర్శులు పిట్టల నరేందర్, నెలమంచ రాంరెడ్డి, వంగపండ్ల సోమయ్య, రామగోని సతీష్, పోలాసు కిష్టయ్య, లింగనబోయిన రాజు, దాసరి కొమురయ్య, గొడిశాల యాదగిరి, చట్ల రాజు, దైద కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గణేష్ టౌన్‌షిప్‌లో భోగి మంటలు



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

జనగామ-సూర్యపేట రహదారిపై వెలిసిన గణేష్ టౌన్‌షిప్‌లో భోగి ఉత్సవాలను సోమవారం ఉదయం అత్యంత ఉత్సాహంగా జరుపుకున్నారు. కాలనీవాసులు, యువకులు తెల్లవారుజామున బోగిమంటలు వేసి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గణేష్ టౌన్ షిప్ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు కుర్రెముల మోహన్‌గౌడ్, అధ్యక్షులు జె.సుధీర్‌రెడ్డి, కార్యదర్శి కుర్రెముల లక్ష్మణ్ గౌడ్, వేముల వెంకన్నగౌడ్, బిజెపి నాయకులు కేవీఎల్ఎన్‌రెడ్డి, వేముల ఉదయ్‌గౌడ్, సరికొండ అరుణ్‌రెడ్డి, వేముల రాజ్‌కుమార్ గౌడ్, యశ్వంత్‌రెడ్డి, సరికొండ చరణ్‌రెడ్డి, మారగోని సిద్దయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలినగర్‌లో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



స్థానిక పద్మశాలి నగర్ పరిధిలో ఉన్న 10, 11వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భోగి, సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. వార్డు కాంటెస్టెడ్ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరామ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో వార్డులోని మహిళలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దారు. రంగవల్లులతో పద్మశాలి నగర్ కాలనీలు చూడముచ్చట్లను గొలిపాయి. ఈకార్యక్రమంలో శ్రీరామ్ సంధ్యారాణి, రేఖారాణి, లక్ష్మి, విజయరాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రధానం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

స్థానిక వీవర్స్ కాలనీలో సంక్రాంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలు వేసిన మహిళలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని బహుమతులను అందజేశారు. పోటీలో 11వ వార్డు, 12వ వార్డ్ లోని 81 మంది మహిళలు, పిల్లలు పాల్గొని రంగు రంగు ముగ్గులు వేశారు. ఈపోటీలలో మొదటి బహుమతిగా వెండి రెండు మణిక్యాలను వంగ ఉషశ్రీ, రెండవ బహుమతి వెండి కుంకుమ భరణి న్యారం సాత్విక, మూడవ బహుమతి వెండి చైన్ కుడికాలు భవ్యశ్రీలు గెలుచుకున్నారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పీసీసీ మెంబర్ చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మార్కెట్ చైర్మన్ బానుక శివరాజ్ యాదవ్, శ్రీరాం శ్రీనివాస్, కోడం శ్రీనివాస్, వంగ యుగేందర్, బత్తిని వెంకటేష్, బొంతపల్లి నాగరాజు, బిట్ల చిన్న, బత్తిని శివ, కొండ శ్రీనివాస్, కొండ కిరణ్, పళ్ళ శ్రీనివాస్,బొంతపల్లి వెంకటేశ్వర్లు, న్యాలపల్లి విజయప్రకాశ్, ఎనగందుల కృష్ణ, బింగి నర్సింహులు, బిర్రు సత్యనారాయణ, బీమానాథం హరీష్ తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులలు ప్రధానం చేశారు.

క్రీడలు మానసికల్లాసానికి దోహదపడతాయి

రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-లింగాలఘనపురం

క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ధృడత్వానికి, యువతలో స్నేహభావాన్ని పెంపొందించేందుకు దోహదపడుతాయని రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా యువతకు ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడలపై దృష్టి సారించాలని, క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, యువత తన నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై శ్రవణ్ కుమార్ మాజీ ఎంపీటీసీ భిక్షపతి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

చేనేత రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గుర్రపు బాలరాజు

నవతెలంగాణ-బచ్చన్నపేట



రాష్ట్ర చేనేత కుల బంధువులకు, అలాగే ప్రజలు సంక్రాంతి పండుగను ప్రశాంతంగా జరుపుకొని సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్ర చేనేత జాయింట్ సెక్రెటరీ గుర్రపు బాలరాజు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర ప్రజలు పాడిపంటలు పండిస్తూ సుఖంగా ఉండాలని ఆయన కోరారు.

ప్రియాంకగాంధీని కలిసిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, వయనాడ్ ఎంపీ ప్రియాంకగాంధీని సోమవారం ఢిల్లీలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డిలు ప్రియాంక గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం సమస్యలను వివరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రజలను చైతన్యం పరిచారని గుర్తు చేశారు. మరో మారు పాలకుర్తి నియోజకవర్గం పరిశీలించాలని ఆహ్వానించారు.

కాంగ్రెస్ పాలనలో.. క్రీడలకు పెరుగుతున్న ఆదరణ..

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో క్రీడలకు ఆదరణ పెరుగుతుందని, ముఖ్యంగా యువత కబడ్డీ ఆటపై మక్కువ చూపుతున్నారని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం మండలంలోని చాగల్లు గ్రామంలో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా సాగిన 17వ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ పోటీల్లో మొదటి బహుమతిగా గెలుపొందిన రంగారెడ్డి జిల్లా జ్యోతి క్లబ్ జట్టుకు కడియం ఫౌండేషన్ తరపున రూ. రూ.50వేల16, జ్ఞాపికను అందించారు. రెండో బహుమతి జనగామకు దోమల ప్రభాకర్, చంద్రమౌళి, రాజు, సహకారంతో రూ.40వేల16, జ్ఞాపిక, మూడవ బహుమతి నవశక్తి క్లబ్ హైదరాబాద్ జట్టుకు మాజీ ఎంపీటీసీ రజాక్ సహకారంతో రూ. 30వేల16 జ్ఞాపిక, నాలుగవ బహుమతి హన్మకొండ జేఎస్ఎస్ జట్టుకు కరుణాకర్ సహకారంతో రూ.20వేల16 ఐదవ బహుమతి పాంసూర్‌జట్టు, చేపూరి గణేష్ సహకారంతో రూ.15వేల16, ఆరవ బహుమతి 10,016 మారేడు పాక రమేష్



సహకారం, ఆరవ బహుమతి స్వాగత్ యూత్ అసోసియేషన్ గెలుపొందగా జ్ఞాపిక అందుకున్నారు. ఉత్తమ క్రీడాకారుడుగా రంగారెడ్డి జిల్లా గణేష్ గెలుపొందగా ఉత్తమ క్రీడాకారులుగా గెలుపొందిన గణేష్‌కు పొన్న రాజేష్ సహకారంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం స్వాగత్ యూత్ అధ్యక్షులు కూన రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కడియం మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటలను ప్రోత్సహించాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నిరంగాలతో పాటు, మంచి ఆలోచనతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, యువత ఆటలతోపాటు చదువుపై శ్రద్ధ చూపాలన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాగల్లు గ్రామం కబడ్డీ పోటీలకు మంచి పేరుందన్నారు. ఈకార్యక్రమంలో ఏసీపీ భీమాశర్మ, జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి, సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు, రాఘవరెడ్డి, మంద రమేష్, సంపత్ రాజ్, స్వాగత్ యూత్ ఉపాధ్యక్షులు రామంచరాజు, కార్యదర్శి కూన రమేష్, కోశాధికారి అన్నెపు అనిల్, సహాయ కార్యదర్శి సొన్నాయిల ప్రజేష్, స్పోర్ట్స్ సెక్రెటరీ అల్లాడి అనిల్, సాంస్కృతిక కార్యదర్శి దోమల అరుణ్, వడ్లకొండ కిషోర్, కార్యవర్గ సభ్యులు సొన్నాయిల సురేష్, రంగు యాకయ్య, మాజీ ఉపసర్పంచ్ పొన్న రజిత రాజేష్, నాయకులు చేపూరి ప్రభాకర్, పీతఈటీలు చందర్, అన్నెపు కుమార్, చింతకింది సుధాకర్, రాజు, ఎస్.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బాణాపురం ఇందిరమ్మ ఇండ్ల వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి
- 16న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-జనగామ

నూతనంగా నిర్మిస్తున్న జనగామ రింగ్ రోడ్డు బాణాపురం ఇందిరమ్మ ఇండ్ల వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించు ధర్నాను విజయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనుకారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఎల్లంలసిద్దంకి, పెదరామచర్ల గ్రామాలను సీపీఐ(ఎం) బృందం సందర్శించి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం జనవరి 16న జరిగే ధర్నా లో పాల్గొనాలని ప్రజలను కలుస్తూ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసరమడ్ల స్టేజి నుండి హైదరాబాద్ హనుమకొండ రోడ్డు వరకు నిర్మిస్తున్న బైపాస్ రోడ్ నిర్మాణంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే ప్రజలకు తీవ్ర అవస్థలు ఏర్పడతాయన్నారు. జనగామ పట్టణం నుండి ఆయా గ్రామాలకు వెళ్లే ప్రజలకు అండర్ ఫ్లస్ నిర్మించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. జనగామ పట్టణం నుండి ఇందిరమ్మ కాలనీవాసులకు, ఎసీరెడ్డినగర్ డబుల్ బెడ్‌రూమ్ వారికి, మూడో విడత ఇందిరమ్మ లబ్దిదారులకు, అలాగే ఎల్లంల, పెదరామచర్ల, సిద్దంకి, శ్రీనివాసపురం, పెంబర్తి, ఓబుల్ కేశపురం, పోచన్నపేట గ్రామాల ప్రజలు తమ తమ సొంత గ్రామాలకు వెళ్లి వస్తుంటారని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించే విధంగా రింగ్‌రోడ్డు నిర్మాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా అధికారులు ఈవిషయంపై స్పందించి అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలను సమీకరించి మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, పోత్కనూరి ఉపేందర్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు జి.లక్ష్మీ నరసింహారెడ్డి, ఐలయ్య, బండ సత్తయ్య, బాలయ్య, యాదగిరి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం ఉద్యమించండి

- సీఐటీయూలో సభ్యులుగా చేరండి
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న

నవతెలంగాణ-జనగామ



కార్మిక హక్కుల కోసం నిరంతరం పనిచేస్తున్న సీఐటీయూ కార్మిక సంఘంలో సభ్యులుగా చేరండి కార్మిక హక్కుల కోసం ఉద్యమించండని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు అన్నబోయిన రాజు అధ్యక్షతన జరుగగా ముఖ్యఅతిథిగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు యాటాల సోమన్న పాల్గొని మాట్లాడారు. నిరంతరం కార్మిక సమస్యలపై పోరాడుతున్న ఏకైక కార్మిక సంఘం సీఐటీయూ అని చెప్పారు. ఈసంఘం దేశంలోనే అత్యధిక సభ్యత్వంతో అగ్రగామి కార్మిక సంఘంగా ముందున్నదని తెలియజేశారు. పారిశ్రామిక ప్రాంతాలలో సైతం సీఐటీయూ నాయకులపై మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పోటీచేసిన సీఐటీయూ నాయకులని గెలిపిస్తున్నారని తెలియజేశారు. పఠాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతంలో సీఐటీయూ నాయకులపై గతంలో హరీష్ రావు, నాయిని నర్సింహ రెడ్డి లాంటి పెద్ద పెద్ద ప్రజా ప్రతినిధులను చిత్తుచిత్తుగా ఓడించిన చరిత్ర సీఐటీయూదన్నారు. నేటికీ అంగన్‌వాడీ, ఆశాలు, గ్రామ పంచాయితీ, భవన నిర్మాణ, రవాణా రంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నది సీఐటీయూ అని తెలియజేశారు. జనగామ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు కోసం నిరంతరం ఉద్యమాల నిర్వహిస్తున్న ఏకైక సంఘం సీఐటీయూ అన్నారు. రాబోయే కాలంలో కార్మికుల హక్కుల సాధనలో సీఐటీయూ వేగుచుక్క లాగా నిలుస్తుందన్నారు. ఈసమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద ప్రశాంత్, వడ్డేపల్లి బ్లెస్సింగ్ టన్, సుభాసిని అలాగే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగే సోములు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.పాషా, నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కలకుంట శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నెల్లికంటి నరసింహ, గజ్జల రాజు, గుణముని స్వామి, కార్మికులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జాతరకు ఆలేటి ఎల్లవ్వ ముస్తాబు..

- కొలిచే భక్తులకు కొంగుబంగారం
- ఈనెల 15న ఆలేటి ఎల్లవ్వ జాతర

నవతెలంగాణ-పాలకుర్తి

కొలిచే భక్తుల కొంగుబంగారం, కోర్కెలు తీర్చే ఆలేటి ఎల్లవ్వ జాతరకు ముస్తాబయింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ నెల 15న జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతరకు నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. మండలంలోని బమ్మెర గ్రామ శివారులో గల ఆలేటి ఎల్లవ్వ జాతరను సంక్రాంతి పండుగ మరుసటి రోజు కనుమ పండుగను పురస్కరించుకొని ఏటా అంగరంగ వైభవంగా జాతరను నిర్వహిస్తారు. ఆలేటి ఎల్లవ్వకు ప్రజలు భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పిస్తారు. శివసత్తుల పూనకాలతో జాతర సందడిగా మారుతుంది. ఈనెల 15న జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతరకు పాలకుర్తి మండలంతోపాటు జఫర్ ఘడ్, రాయపర్తి, రఘునాథపల్లి, స్టేషనఘన్‌పూర్, లింగాలగణపురం, దేవరుప్పుల, కొడకండ్ల, సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. నేడు బండ్లు తిరుగుట, 15న బోనాలతో జాతర ప్రారంభవుతుంది. ఒకే ఒక్క రోజు జరిగే జాతరకు వేల సంఖ్యలో సందర్శకులు తరలిరావడం జాతర ప్రత్యేకత. ఆలయ సమీపంలో ఉన్న తాటి చెట్టు వద్ద సంతానం కోసం సందర్శకులు పూజలు చేయడం, పొర్లుదండాలతో వరం పట్టడం ఆనవాయితీగా వస్తోంది. ఆలయ సమీపంలో భక్తులు మేకపోతులను, కోళ్లను బలిచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

- ఆదాయం ఉన్నా అభివృద్ధికి నోచుకోని ఆలయం

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతరకు రూ.లక్షల్లో ఆదాయం ఉన్నప్పటికీ నేటికీ ఆలయం అభివృద్ధికి నోచుకోలేదు. ఏటా జాతరకు రూ.మూడు నుండి రూ.నాలుగు లక్షల ఆదాయం వస్తుందని, వచ్చిన ఆదాయంతో



ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సి ఉండగా అభివృద్ధిపై నిర్వాహకులు దృష్టి పెట్టడం లేదని విమర్శలు ఉన్నాయి. ఆలయానికి సరిపడా స్థలం లేకపోవడంతో జాతర సందర్భంగా వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆలయానికి సమీపంలో ఉన్న భూములను కొనుగోలు చేసేందుకు గత పాలకులు దృష్టి పెట్టకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఆలయ అభివృద్ధి నిలిచిపోయిందనే ఆరోపణలు ఉన్నాయి. బమ్మెర నుండి ఆలేటి ఎల్లవ్వ ఆలయానికి వచ్చే రోడ్డు మార్గం అభివద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేశారనే విమర్శలు ఉన్నాయి. అయ్యంగారి పల్లి నుండి ఆలేటి ఎల్లవ్వ ఆలయం వరకు బీటీ రోడ్డును నిర్మించారు. రోడ్డు మార్గ మధ్యలో వ్యవసాయ బావి ఉండటం సందర్శకులకు ప్రమాదకరంగా మారింది. వ్యవసాయ బావి సమీపంలో నామమాత్రంగా మరమ్మతు చర్యలు చేపట్టుచున్నారు. బీటీ రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్ ను రైతులు రూ.1,80,000 నష్టపరిహారం అందజేసి బావిని పూడ్చమని అనుమతులు ఇచ్చినప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో బావి పూడ్చకుండా వదిలి పెట్టారని స్థానికులు తెలిపారు.

- ఎమ్మెల్యే సహకారంతో విద్యుత్ సమస్యకు పరిష్కారం

ఆలేటి ఎల్లవ్వ జాతర సందర్భంగా సుమారు 10 విద్యుత్ స్తంభాల దూరంలో గల వ్యవసాయ బావుల వద్ద నుండి తాత్కాలికంగా విద్యుత్ సరఫరాను నిర్వాహకులు ఏర్పాటు చేసేవారు. విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే



యశస్వినీరెడ్డిని కోరడంతో 20 ఏళ్ల విద్యుత్ సమస్యను పరిష్కరించి, శాశ్వతంగా మరమ్మతు చర్యలు చేపట్టారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ సోమవారం తెలిపారు. 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డి ల సహకారంతో బమ్మెర నుండి ఆలేటి ఎల్లవ్వ ఆలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. ఆలయ సమీపంలో ఆలయం పేరున స్థలాన్ని కొనుగోలు చేస్తామన్నారు. ఆలయానికి వచ్చే ఆదాయంతో బమ్మెరలో ఆలేటి ఎల్లవ్వ మార్గంలో స్వాగత తోరణం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆలేటి ఎల్లవ్వ జాతరకు ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డిలు హాజరవుతున్నా రని తెలిపారు.

- ఏర్పాట్లను పరిశీలించిన ఎసీపీ

ఈనెల 15న జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతర ఏర్పాట్లను వర్ధన్నపేట ఎసీపీ అంబటి నరసయ్య సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఏర్పాట్లను పరిశీలించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎసీపీ, సీఐ, నలుగురు ఎస్సైలతో పాటు 40 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్, పాలకుర్తి మార్కెట్ డైరెక్టర్ బానోతు రమేష్, గ్రామస్తులు శివరాత్రి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మోటారు సైకిళ్ల దొంగ అరెస్ట్..

6 ద్విచక్ర వాహనాలు ఒక ఆటో స్వాధీనం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మోటార్ సైకిళ్ల దొంగను అరెస్టు చేసి 6 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ స్టేషన్ ఘనపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ బీమాశర్మతో కలిసి సోమవారం వివరాలు తెలిపారు. వర్ధన్నపేట మండలం రామవరం గ్రామానికి చెందిన ఉడుత హరీష్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆత్మకూర్ మండలం హౌజ్‌బుజుర్గు, పాలకుర్తి మండలం పెద్దతండా, లింగాలఘనపూర్ మండలం చీటూర్, స్టేషన్ ఘనపూర్ మండలకేంద్రంతో పాటుగా శివునిపల్లి, థానేధార్‌పల్లిలో ఒక ఆటో, ఆరు మోటార్ సైకిళ్ళ దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. గత కొంతకాలంగా జల్సాలకు అలవాటుపడి ఈదొంగతనాలకు పాల్పడినట్లుతెలిపారు. గతంలో ఇతనిపై కేసులు ఉన్నాయని, వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా డివిజన్ కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద అనుమాన స్పదంగా కనిపించగా హరీష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా తానే దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నారన్నారు. మొత్తం రూ.5 లక్షల 9వేల ఒకవంద విలువ గల 6 ద్విచక్ర వాహనాలు, ఆటో స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ పేర్కొన్నారు. కేసును చేధించిన సీఐ జి.వేణు, ఎస్ఐ రమేష్ పోలీస్ సిబ్బంది గౌస్, కుమార్, ఏకాంబరంలను డీసీపీ అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-పాలకుర్తి



పుట్టిన ఊరును, చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయడంలో పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ సూచించారు. సోమవారం మండలంలోని వావిలాల ఉన్నత పాఠశాలలో అపూర్వంగా జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య తో కలిసి గంట రవీందర్ పాల్గొన్నారు. 2005-06 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు రూ.10,000 విరాళాన్ని అందజేశారని, ఆగస్టు 15 నాటికి పాఠశాలకు రంగులు వేయిస్తామని పూర్వ విద్యార్థులు భరోసా ఇచ్చారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సయ్య తెలిపారు. జీవితంలో సంపాదన ముఖ్యం కాదని పేదలను ఆదుకునేందుకు అండగా నిలవడం, సేవ ధృక్పథంతో ముందుకు సాగడం సమాజానికే ఆదర్శంగా నిలుస్తారని గంట రవీందర్ సూచించారు. విద్యాబుద్ధులు నేర్పించిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గంటా సోమనర్సయ్య జయ ప్రసాద్‌రెడ్డి ,దయాకర్‌రెడ్డి, లీలారాణి, శ్రీధర్‌తో పాటు పూర్వ విద్యార్థినివిద్యార్థులు రమేష్, అశోక్, వీరేష్, మహేష్, సుధీర్, రాజశేఖర్, మహేష్, కవిత, మహేశ్వరి, సూరిబాబు, మమత, కళావతి, మహేందర్, లలిత, సరిత, యాకయ్య పాల్గొన్నారు.

గొప్ప మానవతావాది లయన్స్ ఫౌండర్ మెల్విన్ జోన్స్

పూర్వ జిల్లా గవర్నర్ కన్నా

నవతెలంగాణ-జనగామ



సమాజంలోని అవసరార్థులను అవసర సమయంలో ఆదుకునే సంస్థ లయన్స్ ఇంటర్నేషనల్‌ను స్థాపించిన మెల్విన్ జోన్స్ గొప్ప మానవతావాది అని లయన్స్ ఇంటర్నేషనల్ 320-ఎఫ్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. సోమవారం జనగామ పట్టణంలో స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన మెల్విన్ జోన్స్ 146వ జయంతి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్ కన్న మాట్లాడుతూ 1879లో జన్మించిన మెల్విన్ జోన్స్ సేవా భావంతో తోటి వారిని ఆదుకోవాలనే సంకల్పంతో 1917లో లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థను స్థాపించారన్నారు. "మనం సేవ చేద్దాం" నినాదంతో స్థాపించిన లయన్స్ సంస్థ 2017లో శతవార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించుకుని, ద్వితీయ శతాబ్ది తొలి దశాబ్దిలో ఉన్న లయన్స్ సంస్థ నూతన నినాదం "వేర్ దేరీజ్ ఏ నీడ్ దేర్ ఈజ్ ఏ లయన్" నినాదంతో విశ్వవ్యాప్తంగా ప్రతిరోజు లక్షల మందికి సేవ చేస్తున్న ఏకైక సంస్థ లయన్స్ ఇంటర్నేషనల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గల 8 లయన్స్ జిల్లాల పరిధిలో గల సుమారు ఆరు వందలకు పైగా గల లయన్స్ క్లబ్ లు మానవతా ధృక్పథం కలిగి సేవ చేస్తున్నారని, ఈరోజు ఆమహనీయుని జయంత్యుత్సవాలు, లయన్స్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్‌లో భాగంగా జరుపుకోవడం ఆమహనీయునికి సమర్పించే ఘనమైన నివాళి అన్నారు. ఈకార్యక్రమంలో జోన్ చైర్మన్ శ్రీభాష్యం రఘు, జిల్లా క్యాబినేట్ అదనపు కార్యదర్శులు, శ్రీరాం శ్రీనివాస్, గంగిశెట్టి ప్రమోద్ కుమార్, పూర్వ రీజియన్ చైర్మన్‌లు అల్లాడి ప్రభాకర్‌రావు, నాగబండి రవీందర్, ఏనుగు నర్సిరెడ్డి, లయన్స్ క్లబ్ జనగామ డైమండ్స్ అధ్యక్షుడు గొడిశాల శివరామకృష్ణ, మిలీనియం క్లబ్ అధ్యక్షుడు గాదె నర్సింహులు, కింగ్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ రంజిత్ కుమార్, వివిధ క్లబ్‌ల నాయకులు వేమల్ల నర్సిరెడ్డి, బైరు వెంకటేశ్వర్లు, గట్టు శ్రీనివాస్, బిజ్జాల నవీన్ కుమార్, అల్లాడి మహేశ్వర్ రావు, బచ్చు రమేశ్, కందుకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళల్లో సృజనాత్మక శక్తిని తీసేవే ముగ్గులు

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మలోతు కవిత



నవతెలంగాణ-మహబూబాబాద్

మహిళలు దాగివున్న సజనాత్మ శక్తిని బయటకు తీసేవి ముగ్గులు అని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ 23వ వార్డులో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వార్డ్ కౌన్సిలర్ మార్నేని శ్రీదేవిరఘు ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ మాలోతు కవిత, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు సతీమణి తక్కెళ్ళపల్లి సంధ్యారాణిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మాజీ పార్లమెంటు సభ్యురాలు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాళోతు కవిత ప్రారంభించి మాట్లాడుతూ ముగ్గుల పోటీ మహిళా సమైక్యతకు, మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని పెంపొందించుటకు దోహదపడుతాయని, ఈకార్యక్రమంలో మహిళలు వేసిన ముగ్గులు మన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే విధంగా ఉన్నా యన్నారు. 23వ వార్డులో ప్రతి కార్యక్రమం వార్డ్ కౌన్సిలర్ శ్రీదేవిరఘు ఆధ్వర్యంలో అద్వితీయంగా నిర్వహిస్తున్నారని, వార్డును అద్వితీయంగా అభివృద్ధి చేశారని తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలను అభినందించారు. తదనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన వేల్పుల సారిక, గుద్దేటి నందిని, పద్మం మాధవి, కన్సోలేషన్ బహుమతులు పొందిన కె.సరిత, డి.అనిత, ఎ.రూప, ఆర్.సంగీత సీహెచ్.చందనల కు ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు సతీమణి తక్కెళ్ళపల్లి సంధ్యారాణి బహుమతుల ప్రధానం చేశారు. మొదటి బహుమతి రూ.3016 రూపాయలు జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహబూబ్‌బాషా, రెండవ బహుమతి రూ.2516 మహబూబాబాద్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తేల్ల శ్రీనివాస్, తృతీయ బహుమతి రూ.2016 మెరుగు సురేష్‌లు, కన్సోలేషన్ బహుమతులు మామిడాల సత్యనారాయణ, అడ్వకేట్ పూర్ణ చిటిమల్ల శ్రీనులు స్పాన్సర్ చేశారు. ఈకార్యక్రమంలో జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు మహబూబ్‌పాషా, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తేల్ల శ్రీనివాస్ అడ్వకేట్, మామిడాల సత్యనారాయణ నాయకులు కర్పూరం గోపి గుండా సులోచన, కుమ్మరికుంట్ల సత్యనారాయణ, వేల్పుల నాగలక్ష్మి యశ్వంత్‌లు పాల్గొన్నారు.

ధరణి రిజిస్ట్రేషన్ కన్సల్టెన్సీ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా ధరణి రిజిస్ట్రేషన్ క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఇనుగుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు తరాల వీరేష్ యాదవ్, ఎల్లా గౌడ్, బాలకృష్ణారెడ్డి , జూకంటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం..



నవతెలంగాణ-గార్ల:

మండలంలోని సీతంపేట గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకుని గుమ్మడి మహేష్ జ్ఞాపకార్థంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి వాలీబాల్ పోటీలను జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు వీర్యానాయక్, మాలోతు హనుమంతులు ప్రారంభించారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ క్రీడా పోటీలలో దాత గుండెబోయిన నాగమణి మొదటి బహుమతి రూ.5,016 ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రూ.3016, రూ.2016 లను గుగులోతు వీర్యలు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యూత్ నాయకులు పూనెం రాంబాబు, పి.అచ్యూత్, పి.అభి, బి.నవీన్, గ్రామ పెద్దలు ఇ.వెంకన్న, జి.శ్రీను, ఎం.రామారావు, వి.వినోద్, ఎం.శంకర్, పూర్ణచంద్రరావు, కె.అరవింద్, కె.వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బలరాం నాయక్‌కి రుణపడి ఉంటాం

● కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దండంపల్లి సైదులు



నవతెలంగాణ-నెల్లికుదురు

మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ పోరిక బలరాంనాయక్‌కు ఈప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దండంపల్లి సైదులు అన్నాడు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎంపీ బలరాం నాయక్‌కి సంక్రాంతి పండగ శుభాకాంక్షలు రైతాగం నుంచి తెలియజేస్తున్నామన్నారు. రైతుల వ్యవసాయం చేసుకునేందుకు నీరులేక ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ బలరాంనాయక్ కి రైతులు విన్నవించగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే రైతన్నను ఆదుకునేందుకు తక్షణమే కాలువ ద్వారా నీరు వదిలి రైతులు పంటలు పండించేందుకు సహకరించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. దీంతో అధికారులు నీరు వదలడం పట్ల రైతులు హర్ష వ్యక్తం ప్రకటిస్తున్నారన్నారు. అంతేకాకుండా రైతులకు ఏఆపద వచ్చినా ఏకష్టం వచ్చినా ఒక్క ఫోన్ చేస్తే వెంటనే మీ సమస్యలు మా సమస్యగా భావించి సమస్య పరిష్కార దిశగా వెళ్తానని చెప్పిన మాట ప్రకారం బలరాంనాయక్ ఆవిధంగానే ఫోన్ చేసి మా సమస్య పరిష్కరిస్తున్నాడని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అంతటి మంచి గొప్ప వ్యక్తికి రాబోయే రోజుల్లో మళ్లీ గెలిపించుకొని కేంద్ర మంత్రులుగా చూసుకుంటామన్నారు. ఎంపీ బలం నాయక్ వల్లనే ఈఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు వస్తుందని ఇక రైతులు పంటలు పండించుకునేందుకు నేను సమృద్ధిగా ఉంటుందని దీంతో కుటుంబాలు బ్రతుకుతెరువుకు అనుకూలంగా ఉంటుందన్నారు.

తాగునీటికి ప్రజల ఇబ్బందులు..!

● మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం
● అధికారులు స్పందించి తాగునీటినందించాలి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పండగ రోజున తాగునీటి కోసం ప్రజలు అష్ట కష్టాలు పడుతున్న సంఘటన మండలంలోని చర్లపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. ప్రజలు సంక్రాంతి పండగ రోజున సంతోషంగా గడపాలని అనుకున్నారు కాని తాగునీరు లేక నీటి కోసం గ్రామపంచాయతీ ట్రాక్టర్ వద్ద ఎగబడుతున్నారు చర్లపాలెం గ్రామంలో డబల్‌బెడ్ రూమ్ ఇండ్లకు గత మూడునాలుగు రోజుల నుండి నీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఊరు గ్రామ పెద్దల సహకారంతో ఒక వాటర్ ట్యాంక్‌తో సరిపెట్టుకొని కాలం వెళ్లదీస్తున్నారు. పలుమార్లు మిషన్ భగీరథ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి కష్టాలను తీర్చాలని కోరుతున్నారు.

ఘనంగా భోగి వేడుకలు



నవతెలంగాణ-పెద్దవంగర:

మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సోమవారం భోగి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలంతా తెల్లవారుజామునే లేచి, ఒక దగ్గర చేరి ఎంతో ఉత్సాహంగా భోగి మంటలను వేసు కున్నారు. మహిళలు ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేసి, పిండి వంటలతో భోగి వేడుకలు సంబరంగా జరుపుకున్నారు.

ప్రభుత్వ నిర్ణయం పట్ల జీపీ కార్మికుల హర్షం

● సీఎం, మంత్రి, ఎమ్మెల్యే ఫ్లెక్సీ లకు పాలాభిషేకం



నవతెలంగాణ-పెద్దవంగర:

గ్రామపంచాయతీ కార్మికులకు నెలనెలా వేతనాలు చెల్లించేలా ఇటీవల ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల జీపీ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పోచంపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి సీతక్క, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి ఫ్లెక్సీలకు జీపీ కార్మిక సంఘం మండల నాయకులు ఓరిగంటి సోమ నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయంతో గ్రామ పంచాయతీ కార్మికుల్లో సంతోషం నెలకొందన్నారు. చాలీచాలని వేతనాలు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం నెలనెలా వేతనాలు చెల్లిస్తామని ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎడవెల్లి ఎల్లప్ప, మైలపాక వెంకటయ్య, మైలపాక వెంకటమ్మ, మైలపాక ఉపేంద్ర, కుందూరు యాకయ్య, యాటాల ప్రమీల, జాటోతు చక్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమన్వయంతో.. ధాన్యం కొనుగోలు సక్సెస్..

మండల వ్యాప్తంగా మొత్తం
89,689 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు
పీఏసీఎస్ ఆధ్వర్యంలో 7, ఐకేపీ ఆధ్వర్యంలో 7 కేంద్రాలు
ఎప్పటికప్పుడు ఎమ్మెల్యే అధికారులతో సమీక్షలు
పది రోజుల్లో అసలు, నెల రోజుల్లో సన్నాలకు బోనస్ జమ
ప్రభుత్వ పని తీరుపై ఆనందం
కలెక్టర్, రెవెన్యూ, వ్యవసాయ అధికారుల కృషి అభినందనీయం





నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండల వ్యాప్తంగా రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు సరైన సమయంలో మద్దతు ధరతో పాటుగా నెల రోజుల్లో సన్నాలకు బోనస్ అందించి కాంగ్రెస్ ప్రభుత్వం శభాష్ అనిపించుకుంది. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, కలెక్టర్ ఆదేశాలతో అధికారులు రైతులకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ వారికి సలహాలు, సూచనలు చేశారు. దిగుబడులకు అనుగుణంగా సరైన సమయంలో ప్రభుత్వం పీఏసీఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. గతంలో కన్నా ఈసారి అధికంగా ధాన్యం రావటంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు వారి సందేహాలు నివృతి చేస్తూ సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోళ్ల వంద శాతం సక్సెస్ చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలకు బోనస్ రూ.500 ప్రకటించటంతో ఈ సారి దాదాపు 80శాతం మంది రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించారు. గత ప్రభుత్వంలో కాంటాలో తరుగు, మిల్లర్ల వద్ద కోత, నెలల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోయి రైతులు ఇబ్బందులు పడగా, ఈసారి మాత్రం అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి శరవేగంగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేశారు.



కొనుగోలు కేంద్రాల ఏర్పాటు..

వరి దిగుబడికి అనుగుణంగా కలెక్టర్ ఆదేశానుసారం అధికారులు ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 14 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. 5వేల రైతులకు ఓ క్లస్టర్ చొప్పున పీఏసీఎస్ ఆధ్వర్యంలో 7 ఆనేపురం, అబ్బాయిపాలెం, బురహాన్‌పురం, బీచ్‌రాజ్‌పల్లి, చిల్లంచర్ల, మరిపెడ తానంచర్ల గ్రామాల్లో, ఐకేపీ ఆధ్వర్యంలో 7 గుండెపుడి, పురుషోత్తమయగూడెం, రాంపురం, తండా ధర్మారం, తాళ్ల ఊకల్, వీరారం, ఎల్లంపేట, ఎడ్జెర్ల గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల్లో వంద శాతం కొనుగోళ్ల పూర్తి అవగా ఒక్క తండాధర్మారంలో 70శాతం పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈసారి ప్రతి కొనుగోలు కేంద్రంలో తాలు తూర్పార పట్టించి వడ్లను కొనుగులు చేశారు. దీంతో రైతులకు వడ్ల కోత నుంచి విముక్తి లభించింది.

కొనుగోలు కేంద్రాలకు భారీగా ధాన్యం..

గతంతో పోలిస్తే ఈ సారి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయాలు గణనీయంగా పెరిగనట్లు అధికారులు తెలిపారు. గతంలో లారీల కొరత, వడ్ల కాంటాల్లో జాప్యం, బస్తాల కొరత సమస్య ఉత్పన్నమైందని ఈసారి మాత్రం అవేమి లేకుండా కొనుగోల్లు సాఫీగా సాగినట్లు రైతులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించటంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం పొటెత్తింది. రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు దిగుమతికి అనుగుణంగా కలెక్టర్ ఎప్పటికప్పుడు స్థానిక అధికారులతో సమీక్షలు, పర్యవేక్షణ నిర్వహిస్తూ రైతులకు ఏ ఇబ్బంది కలుగకుండా కాంటాలు, లారీలు ఏర్పాటు చేయటంతో సమయానికి కొనుగోళ్ల పూర్తి అయ్యాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతే వేగంగా పదిరోజుల్లో అసలు డబ్బులు జమకాగా, సుమారు నలభై రోజుల్లో బోనస్ పడుతున్నట్లు రైతులు తెలిపారు. 3,500మంది రైతుల నుంచి వడ్ల కొనుగోళ్ల చేయగా దాదాపు 90శాతం మందికి నగదు జమ కాగా టెక్నికల్ సమస్యలు ఉన్న వారికి ఆలస్యంగా జమ అవుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

అధికారుల పనితీరు భేష్..

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలతో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో రైతుల అనుమానలను నివృత్తి చేస్తూ కొనుగోళ్ల చేపట్టారు. రికార్డు స్థాయిలో వచ్చిన 89,689 క్వింటాళ్ల ధాన్యాన్ని కాంటాలు వేయించి ట్రక్‌షీట్లు చేయించి లారీల్లో సమయానికి మిల్లర్లకు పంపించారు. వెనువెంటనే ఆన్ లైన్ చేయటంతో రైతులకు పది రోజుల్లోపే మద్దతు ధర ఖాతాల్లో జమైంది. అనునిత్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ వారికి సూచనలు చేసిన తహసీల్దార్, వ్యవసాయ శాఖ ఏవో, ఏఈవోలకు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

మండలంలోనే అత్యధికంగా ధర్మారం..



వరి కొనుగోళ్లలో మండలంలో తండాధర్మారం కొనుగోలు కేంద్రం టాప్‌గా నిలిచింది. అత్యధికంగా ధాన్యం తరలి రావడంతో కొనుగోలు ఆలస్యం జరిగింది. 14వేల క్వింటాళ్ల ధాన్యం కేంద్రానికి వచ్చింది. ఎప్పటికప్పుడు కేంద్రాన్ని పరిశీలిస్తూ 52లారీల ద్వారా 3500బస్తాలను తరలించాం. ప్రభుత్వ ఆదేశానుసారం ఈసారి కొనుగోళ్లలో జాప్యం కాకుండా జాగ్రత్తలు వహించాం.

– బి.రాములు, ఏపీవో, మరిపెడ

రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాం



రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆదేశానుసారం అన్ని సౌకర్యాలు కల్పించాం. టార్పాలిన్లు, గన్ని సంచులు, లారీలను అందుబాటులో ఉంచాం. కాంటాలు వేగిరం చేసేందుకు హామాలీలను అందుబాటులో ఉంచాం. సమస్య రాగానే వెంటనే కేంద్రాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో మాట్లాడి పరిష్కరించాం. తద్వారా కొనుగోల్లు త్వరిత గతిన పూర్తయ్యాయి.

డి.సైదులు, తహసీల్దార్, మరిపెడ

బోనస్ ఫలితమిచ్చింది..



సన్నాలకు బోనస్ ప్రకటించటంతో భారీగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం దిగుమతి అయ్యింది. దీంతో ఏఈవోలను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతూ సమయానికి ఎగుమతులు జరిగేలా చేశాం. మొత్తం 89,689క్వింటాళ్ల ధాన్యాన్ని సుమారు 3500 మంది రైతుల నుంచి కొనుగోలు చేశాం. ప్రస్తుతానికి 25శాతం మందికి బోనస్ అందింది. మిగతాది త్వరలో అందుతుంది.

వీరాసింగ్, ఏవో, మరిపెడ

సంచలనాల కథనాలకు దిక్సూచి 'నవతెలంగాణ'







● కార్మికుల పక్షపాతి నవతెలంగాణ
● తొర్రూర్ మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి
● 2025 క్యాలెండర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

పేద ప్రజల పక్షాన నిలబడి కార్మికుల, వారి గొంతుకగా నవతెలంగాణ పత్రిక నిలుస్తున్నదని తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి అన్నారు. నవతెలంగాణ-2025 నూతన సంవత్సర క్యాలెండర్లను సోమవారం డివిజన్ కేంద్రంలో పత్రికా జర్నలిస్ట్ చీకటి వీరన్న గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు సిద్ధాంతాలకు అనుగుణంగా కార్మికుల కోసం నవతెలంగాణ దినపత్రిక సమాజంలోని అన్యాయాలు, అక్రమాలను, అణచివేతలను ఎదురీదిందని తెలిపారు. ప్రజా గొంతుకగా దశాబ్ద కాలం నుంచి పత్రిక ప్రస్థానం కొనసాగుతుందని గుర్తు చేశారు. దోపిడిని, అవినీతిని బహిర్గతం చేసి ధైర్యాన్ని నూరిపోసి, పాలకులపై తిరగబడే విధంగా పత్రికా ప్రజలను సమాయత్తం చేసిందన్నారు. తెలుగు ప్రజలను ప్రభావితం చేసిన పత్రికల్లో నవతెలంగాణ సుస్థిర స్థానం ఉందన్నారు. అక్రమ దందాలు, భూ కబ్జాలపై, యువతను పెడదోవ పట్టిస్తున్న మత్తు పదార్థాలపై వేరవకుండా కథనాలు అందించిన చరిత్ర ఈపత్రికకు ఉందన్నారు. రాజకీయ, సామాజిక, వ్యాపార, క్రీడా, సాంస్కృతిక, ఆరోగ్యం, మహిళా సంబంధిత అంశాలపై వాస్తవిక కథనాలు అందించి పాఠకుల మన్ననలు పొందుతున్నదని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విధివిధానాలు ఎప్పటికప్పుడు తాజాగా అందిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రిక పని చేస్తుందన్నారు. అనంతరం కాంగ్రెస్ యువ నాయకుడు తూణం శ్రావణ్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో ఆవిష్కరించారు. తదనతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జి.ఉపేందర్ నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆనంతరం వారు మాట్లాడుతూ నవతెలంగాణ పత్రిక మునుముందు పత్రికా రంగంలో మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, బిజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్‌గౌడ్, జర్నలిస్టులు లకావత్ యాదగిరినాయక్, మెరుగు రమేష్‌గౌడ్, నిమ్మల రవిగౌడ్, పల్లె దయాకర్ గౌడ్, కాశమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు వెలికి తీయడంలో 'నవతెలంగాణ' దిట్ట

● ఎస్సై క్రాంతి కిరణ్
● నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దవంగర:

ప్రజా సమస్యలు వెలికి తీయడంలో 'నవతెలంగాణ' దిట్ట అని ఎస్సై క్రాంతికిరణ్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నవతెలంగాణ కుటుంబ సభ్యులకు, మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాపాలనలో పత్రికలు, ప్రజలు భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల, కార్మిక కర్షక పక్షపాతిగా వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడే పత్రిక 'నవతెలంగాణ' అని కొనియాడారు. రాబోవు రోజుల్లో పత్రిక మరింత రాటుదేలుతూ, ఎల్లవేళలా ప్రజా పక్షంగా ఉంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజారాం, వెంకటయ్య, సంతోష్, మోసిన్, విజయ్ భాస్కర్, సుధాకర్, ప్రశాంత్, కళ్యాణ్, సీనియర్ జర్నలిస్టులు రంగు లక్ష్మణ్‌గౌడ్, సుంకరి ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

● ఎస్సై క్రాంతి కిరణ్

నవతెలంగాణ పెద్దవంగర:

క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎస్సై క్రాంతికిరణ్ అన్నారు. ఉప్పెరగూడెం గ్రామంలో సంక్రాంతి పర్వదిన పురస్కరించుకొని, ఇటీవల మృతి చెందిన గ్రామ పంచాయతీ కారోబార్ బైన రవి కుమార్ జ్ఞాపకార్థం మండల స్థాయి కబడ్డీ పోటీలను ఏర్పాటు చేశారు. ఈపోటీలను సోమవారం ఎస్సై ప్రారభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక ధృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందడంతో పాటుగా ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోతే రోగాల బారినపడే అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు దుంపల సమ్మయ్య, వేముల వెంకన్న, తెలంగాణ యూత్ అధ్యక్షుడు నీలం సాంబయ్య, సాంబి, నవీన్, అశోక్, లక్ష్మయ్య, సోమయ్య, వెంకన్న, ఈశ్వర్, శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.



క్రీడలు నిర్వహించడం అభినందనీయం

● ఎఎస్సై వెంకన్న



నవతెలంగాణ-కురవి

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ సంఘాలు పోరాటాలే కాకుండా గ్రామీణ స్థాయిలో క్రీడలను నిర్వహించడం అభినం దనీ యమని కురవి ఎఎస్సై వెంకన్న అన్నారు. సోమవారం మం డలంలోని నేరడ గ్రామంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో క్రీడలు మనిషికి ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా వలన యువకులు విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలియజేశారు.. గత 27 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలు ప్రోత్సహించడం నేరడ గ్రామానికి గర్వకారణమనిన్నారు. సోమ, మంగళ వారం వరకు క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు,గ్రామ నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు కురవి మండల సీపీఐ(ఎం) నాయకులు కడియం సత్యం, జక్కుల మల్లయ్య, కొండ బత్తులు వెంకన్న, కొమ్ము మల్లయ్య, గండి వెంకన్న, ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పట్ల మధు, కో-కన్వీనర్ సూర్యప్రకాశ్, గ్రామ ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు వెంకటేశ్వర్లు,నరేష్,సూర్య కిరణ్, భగత్, రంజిత్, తిలక్, షఫీక్, వేణు, అజయ్, మహిళ సంఘం నాయకులు కడియం వినోద, నీరుడు లలిత, మట్టి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


సంక్రాంతి ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ -మరిపెడ

సంక్రాంతి సంబరాలలో భాగంగా భోగి రోజున మరిపెడ (బంగ్లా) కేంద్రంలో ఐద్వా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ, మన దేశ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ మహిళలకు మనోధైర్యాన్ని ఇవ్వడానికి ఈప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ అంటే మత సంబంధిత కాదు ప్రకృతి సంబంధమైన పండుగ, సమస్త జాతికి జీవనాడీ అయినా వ్యవసాయ పండుగ అని, పాడిపంటలు సిరిసంపదలు ఇంటికి తరలి వచ్చే పర్వదిన మన్నారు. ముగ్గుల పోటీ విజేతలు అయిన అంగడి శ్వేత, వాడపల్లి మహేశ్వరి, అవంతిలకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ నాయకులు బాణాల రాజన్న, బోడపట్ల రాజశేఖర్, కందాల రమేష్ రాజు, ప్రమీల, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గంట సంజీవరెడ్డికి అయ్యప్పస్వామి ప్రసాదం అందజేత



నవతెలంగాణ-ఇనుగుర్తి

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డికి ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురెల్లి సతీష్ సోమవారం గంట సంజీవరెడ్డికి అయ్యప్ప స్వామి ప్రసాదం అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా ప్రజలకు అయ్యప్ప స్వామి అనుగ్రహంతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం | జనవరి 14 2025 | www.navatelangana.com

జాతీయ వ్యవసాయ మార్కెట్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి

సీపీఐఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి సూర్యం

నవతెలంగాణ-బయ్యారం:



జాతీయ వ్యవసాయ మార్కెట్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ముసాయిదా ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం మాట్లాడుతూ నూతనంగా తీసుకొస్తున్న జాతీయ వ్యవసాయ మార్కెట్ ముసాయిదాను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిఎడల రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు జక్కుల యాకయ్య, పూజా లచ్చయ్య, బాతుల ధనుంజయ, జల్లి వెంకన్న, మేకపోతుల శ్రీను, రాముడు, నరసింహారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



చిన్ననాటి ఆటలు నేటి విద్యార్థులు యువకులకు స్ఫూర్తి కావాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

చిన్ననాటి ఆటలు నేటి విద్యార్థులకు యువతకు స్ఫూర్తి కావాలని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా సోమవారం మహబూబాబాద్ లోని ఎన్‌టీఆర్ స్టేడియంలో కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్‌కు ఉదయం 5.30 గంటల లనుండి 9గంటల వరకు గ్రామీణ, చిన్ననాటి ఆటలైన టగ్ ఆఫ్ వార్, గోలీల ఆట, చిర్రగోనే ఆట, టైర్ ఆట, బొంగరాల ఆట, వయసుల వారీగా వాకింగ్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈపోటీలలో సీనియర్ సిటిజన్స్, వాకర్స్ ఉత్సాహంగా బాగున్నారా తెలిపారు. నాటి ఆటలు నేటి తరానికి గుర్తు చేయడానికి ఆ ఆటల ద్వారా కలిగే మానసిక వికాసం, సమయస్ఫూర్తి, ఐక్యత, శరీరక ధారుడ్యం కలుగుతాయని భావించి ఈఆటలు నిర్వహించి విజేతలకు మెమోంటోలు, బహుమతులు చేశారు. ఈకార్యక్రమంలో కాళోజి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకట్ రెడ్డి, కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, ముఖ్య సలహాదారు మైస నాగయ్య, గౌరవ సలహాదారులు మైస శ్రీనివాసులు, పెద్ది వెంకన్న, రాచకొండ ఉపేందర్, వేముల రవీందర్, పులి దామోదర్, మేడ వెంకట్, కోడెం శ్రీనివాస్‌రెడ్డి మధుసూదన్‌రెడ్డి, కిషన్ నాయక్, లింగాల సాగర్, జిలకర శ్రీహరి, ధరావత్ మోహన్ కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా సుధాకర్ ఎన్నిక

నవతెలంగాణ-పెద్దవంగర:



బీజేపీ మండల అధ్యక్షుడిగా అవుతాపురం గ్రామానికి చెందిన బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్ మరోసారి ఎన్నికైనట్లు బీజేపీ జనగాం జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి తెలిపారు. సోమవారం నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండో సారి బాధ్యతలు అప్పగించడం పట్ల జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. కార్యకర్తలతో కలిసి సమన్వయంతో పనిచేస్తూ, పార్టీ బలోపేతం చేస్తామని తెలిపారు.

మార్కెట్ ముసాయిదా ప్రతుల దగ్ధం..

నవతెలంగాణ-తొర్రూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన వ్యవసాయ మార్కెట్ల విధానం వలన వ్యవసాయ మార్కెట్ కమిటీల రద్దుకు కుట్ర చేస్తుందని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం సంయుక్త కిసాన్ మోర్చ పిలుపులో భాగంగా తొర్రూరు పట్టణంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో నూతన మార్కెట్ ముసాయిదా ప్రతులను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, అఖిలభారత ఐక్య రైతు సంఘం తొర్రూరు మండల అధ్యక్షులు గజ్జి యాకయ్య, డివిజన్ నాయకుడు ధారావత్ దేవ, బాలు, వెంకన్న , భిక్షం, వెంకటయ్య, లింగయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.



గిరిజన సంఘం అధ్వర్యంలో.. ముగ్గుల పోటీలు..



నవతెలంగాణ-గార్ల:

సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు, మహిళలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ అన్నారు. మండలంలోని ముత్తితండా గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని టీజీఎస్ అధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలను ఆసంఘం మండల అధ్యక్షులు మాలోతు శాంతి కుమార్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం భూక్య శ్రీను అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో హరి నాయక్ మాట్లాడుతూ మహిళలను ప్రోత్సాహించేందుకు అనేక సంవత్సరాలుగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. న్యాయ నిర్ణేతలు మల్లెల నాగమణి, చింత మౌనికలు నిర్ణయించిన విధంగా ప్రథమ బహుమతి గుగులోతు కళ్యాణి, ద్వితీయ బహుమతి బానోతు ధనలక్ష్మి, తృతీయ బహుమతి రునావాల్ శైలజ లతో పాటు పోటిలలో పాల్గొన్న 23 మందికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ బహుమతులను ప్రధానం చేసిన దాత మాజీ ఎంపీటీసీ రునావల్ స్వరూపకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు రున్వల్ వీరన్న, భూక్య భద్రు, ధరావత్ శంకర్, బానోతు సేట్‌రామ్, భూక్య పెద్ద కిషన్, యువత గ్రామ పెద్దలు ఉన్నారు.



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ పోస్ట్ మెట్రిక్ కళాశాల వసతి గృహ ఆవరణలో కాంగ్రెస్ యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య కుసుమాంజలి నవతెలంగాణ నూతన క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికై నిరంతరం ప్రజల గొంతుకై ఎల్లప్పుడు నవతెలంగాణ పత్రిక ముందు ఉంటుందని కొనియాడారు. ఈకార్యక్రమంలో నవతెలంగాణ విలేఖరి తాటి సుదర్శన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, కాంగ్రెస్ నాయకులు గుమ్మడి సమ్మయ్య, వీరనేని వెంకటేశ్వర్లు, మల్లెల రణధీర్, రాజం సారంగంలు పాల్గొన్నారు.

సీపీఐ అధ్వర్యంలో.. ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-గార్ల:

మండలంలోని రాంపురం గ్రామంలో సీపీఐ సినియర్ నాయకులు ఎల్లంకీ లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సీపీఐ పార్టీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలను సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి, ఎస్సై ఎస్‌కే.రియాజ్ పాషా, మండల మాజీ వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్‌లు ప్రారంభించి మాట్లాడారు. ఈముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా వజ్రం నాగేశ్వరావు, ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ, బోల్ల ఉమ, వెంకట నర్సమ్మ లు నిర్ణయించిన ప్రకారం బహుమతులను, పాల్గొన్న వారికి కన్సోలోషన్ బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జె.వెంకన్న, సీపీఐ గ్రామ నాయకులు సింగు రమేష్, నాగేష్, సుధాకర్‌రెడ్డి, చంటి, సురేందర్, కె.వెంకన్న, వీరారెడ్డి, డి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గంట్లకుంట జాతరకు వేళాయె..

నవతెలంగాణ-పెద్దవంగర:



మండలంలోని గంట్లకుంట గ్రామంలో ప్రసిద్ధి చెందిన ఏనే రామస్వామి జాతర బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభం కానున్నాయి. ఇక్కడ వెలిసిన ఏనే రామస్వామి కోరిన కోర్కెలు తీర్చే దైవంగా భక్తులు కొలుస్తారు. ఎంతో గొప్ప చరిత్ర ఉన్న స్వామి వారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీను నాయక్, గ్రామ ప్రముఖులు పాలకుర్తి యాదగిరి రావు, మాజీ సర్పంచ్ చింతల భాస్కర్‌రావులుతెలిపారు. జాతర ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కాగా ఏనే రామస్వామి జాతరకు వందల ఏళ్ల చరిత్ర కలదు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో నిర్వహించే జాతరకు ఎడ్ల బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. మండల చుట్టూ ప్రాంతాల వారు జాతరకు ఎడ్ల బండ్లను ప్రత్యేకంగా అలంకరించుకుని, ఆలయం చుట్టూ ఉత్సాహంగా తిప్పుతూ భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ముఖ్యంగా జాతరకు యువతీయువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి, కేరింతలతో సందడి చేస్తారు. జాతర ప్రాంగణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

సంస్కృతికి ప్రతిబింబాలు రంగవల్లులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



సంస్కృతికి ప్రతిబి ంబాలు సప్త వర్ణాల రంగ´వల్లులు అని నెహ్రూ యువ కేంద్రం వరంగల్ సూపరి టెండెంట్ బానోతు దేవీ లాల్ అన్నారు. వరం గల్ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని హచ్చు తండా పంచాయతీ ఆవరణలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు ఈ పోటీలు నిర్వహించగా పల్లె సంస్కృతి, సాంప్రదాయాలు, వర్తమాన అంశాలను మేళవించి చక్కని చుక్కల ముగ్గులను మహిళలు, యువతులు ఆవిష్కరించారు. పోటీల్లో గుగులోతు శ్యామల ప్రథమ బహుమతి సాధించగా, బానోతు అర్చన, లూనావత్ త్రిషలు ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు ముఖ్యఅతిథి దేవిలాల్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగురంగుల ముగ్గులు వేయడం మానసిక ప్రశాంతతకు దోహదపడుతుందని తెలిపారు. యువతలో అంతర్గత నైపుణ్యాలు వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు దోహదపడతాయన్నారు. ఈకార్యక్రమంలో నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్, యూత్ ప్రధాన కార్యదర్శి లూనావత్ అఖిల్ నాయక్, ప్రతినిధులు నవీన్, బాలాజీ, యాకన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ
మంగళవారం | జనవరి 14 2025 | www.navatelangana.com

మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-జఫర్ గడ్



మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రముఖ వ్యాపారవేత్త బజ్జురి మణికాంత్ వారి తండ్రి బజ్జి అశోక్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్న బోయిన భిక్షపతి, మాజీ సర్పంచ్ కుల్ల మోహన్‌రావులతో కలసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాటా డుతూ క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పట్టపురి సదయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల బాబు, కుల్ల రాజు, ముట్టుక ఎల్లయ్య, కుక్కల సారంగం, తాటికాయల యాకయ్య, మాజీ కోఆప్షన్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.



కంఠమహేశ్వర స్వామికి బోనాలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల గ్రామంలోని గౌడ కులస్తులు కంఠమేశ్వర స్వామికి, ఎల్లమ్మ దేవతకు సోమవారం బోనాలు చేసి సమర్పించారు. గ్రామ పరిధిలో ఉన్న గౌడ కుల మహిళలు డప్పు చప్పులతో బోనాలతో ఊరేగింపుగా గుడి వద్దకు చేరుకున్నారు. కొంతకాలంగా ప్రతి సంవత్సరం భోగి రోజున కంఠమేశ్వర స్వామికి, ఎల్లమ్మ దేవతకు గౌడ కులస్తులు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. గౌడ సంఘం అధ్యక్షులు అంబాల యాదగిరిగౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు మొగులగోని శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి గుర్రం వెంకటేష్ గౌడ్, గౌడ సంఘం కుల పెద్దలు కొయ్యడ చంద్రయ్య గౌడ్, కొయ్యడ రామచంద్రంగౌడ్, బత్తిని వీరస్వామి గౌడ్, బత్తిని భిక్షపతి గౌడ్, కొయ్యడ రామలింగంగౌడ్, కుర్రెముల చక్రపాణిగౌడ్, కుర్రెముల లక్ష్మీనారాయణగౌడ్, కొయ్యడ రామ్‌చెట్టయ్యగౌడ్, బెల్లంకొండ సోమనాథంగౌడ్, కొయ్యడ చిన్న సోమయ్యగౌడ్, కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్, బత్తిని బాలయ్యగౌడ్, వేముల వెంకన్నగౌడ్, బత్తిని వేణుగౌడ్, ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పుల వేయి గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి..

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలోని ఆలీపూర్ గ్రామంలో మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న జరగబోయే వేయి గొంతుకలు, లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతం చేయాలని అలీపూర్ గ్రామ అధ్యక్షులు చెల్లాపురం శ్రీకాంత్ మాదిగ, ఆధ్వర్యంలో మాదిగ పల్లెల్లో దండోరా వేయడం జరిగింది. అనంతరం ఎంఎస్‌పీ జిల్లా కార్యదర్శి పాకాల కుమారస్వామి మాట్లాడుతూ ఫిబ్రవరి 7 వ తేదీన జరగబోయే వేయి గొంతుకలు లక్ష డప్పులు కార్యక్రమం లో ప్రతి ఒక మాదిగ బిడ్డ సంకనా డప్పు వేసుకొని హైదరాబాద్ కు తరలిరావాలన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు అలువాల అనిల్‌కుమార్ మాదిగ, వీహెచ్‌పీఎస్ పాకాల రమేష్ మాదిగ, సుధాకర్ మాదిగ, అలువాల విజయ్‌కుమార్ మాదిగ, గందమాల నాగరాజు మాదిగ, అలింపూర్ సీనియర్ నాయకులు పాకాల మధు, పాకాల రవి, పాకల శేఖర్ మాదిగ, మల్లేష్ మాదిగ, పాకాల నర్సిములు మాదిగ, సత్తయ్య మాదిగ, గందమాల సిద్దయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

ఐమాక్స్ లైట్ల ప్రారంభం..

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని విశీఎస్ ఆర్ నగర్ గ్రామ ప్రజల కోరిక మేరకు భువనగిరి ఎంపీ చమల్లా కిరణ్ కుమార్ రెడ్డి చొరవతో చేర్యాల ఎఎంసీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి హై మాక్స్ లైట్స్ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాలిరెడ్డి మాట్లాడుతూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీ నిధులు మంజూరు చేయించి హై మాక్స్ లైట్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ సురేందర్ రెడ్డి, బొడ్డు యాదయ్య, గొడుగు కనకరావు, చావన్ నరేష్, పండుగ సుధాకర్, వంగ శ్రీనాథ్‌రెడ్డి, పుట్ట స్వామి, కరుణాకర్‌రెడ్డి, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి ముగ్గులు సంస్కృతికి సాంప్రదాయాలకు రూపాలు

నవతెలంగాణ-జఫర్‌గడ్

సంక్రాంతి ముగ్గులు తెలుగువారి సంస్కృతి - సంప్రదాయాలకు రూపాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అంచూరి యుగంధర్ పేర్కొన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్క రించుకొని ఆర్యవైశ్య సంఘం జఫర్ గడ్ టౌన్ శాఖ ఆద్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ రంగు రంగుల ముగ్గులు పండుగ వైభవాన్ని పెంచు తాయని, పిండితో ముగ్గులు వేయడం ప్రకృతిపట్ల కృతజ్ఞతా భావాన్ని తెలియజేయడమేనన్నారు. జఫర్గడ్ వడ్డే గూడెం దాదాపు 40 మంది మహిళలు పాల్గొనగా అందులో నుంచి 8 మంది ఎంపిక చేయగా చేశారు విజేతలుగా ముగ్గుల పోటీలలో బజ్జూరి అనుష ప్రథమ, ద్వితీయ బహుమతి దాంశెట్టి శ్రావ్యకు, అంచూరి వైశాలికి తృతీయ బహుమతులు దక్కాయి. బెలిదె స్వాతి, పట్టూరి విశాలి, బజ్జూరి వాసవి, చందా దివ్య, పట్టూరి అంకిత కన్సోలేషన్ బహుమతులను పొందారు. ఈకార్యక్రమంలో ముగ్గుల పర్యవేక్షణ కమిటీ సభ్యులు దాంశెట్టి సోమన్న, బోనగిరి శ్రవణ్ కుమార్, గందే సోమయ్య, బెలిదె హరిశంకర్, బి.నాగరాజు అంచూరి కమల తదితరులు పాల్గొన్నారు.



మండల కేంద్రంలోని ఆర్యవైశ్య మహిళలు అందరూ వారి ఇంటి ముందు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ రూపాల్లో ముగ్గులు వేయగా

ఆలయానికి రూ.36వేల విరాళం అందజేత

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



డివిజన్ కేంద్రంలో శ్రీతిరుమలనాథ స్వామి ఆలయప్రాంగణంలో ఆంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, జిల్లా నాయకులు కొలిపాక సతీష్ రూ.36వేలు, ఆయన సతీమణి సునీత, పిల్లలు వర్షిణి, ఈశ్వర్ ప్రసాద్‌తో కలిసి ఆలయ అర్చకులు రామానుజాచార్యులుకు నగదును అందించారు. ఈకార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షులుగా శేఖర్ నియామకం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బహుజన సమాజ్ పార్టీ రఘునాథపల్లి మండల అధ్యక్షులుగా అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన పార్నంది శేఖర్ ను నియమిస్తున్నట్లు నియోజక వర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్ ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ బలోపేతానికి పాటుపడాలని సూచించారు. తనపై నమ్మకంతో ఈఅవకాశం కల్పించిన జిల్లా, నియోజక వర్గ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి దండు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ కాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలెండర్- 2025 ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుర్రం నవీన్ కుమార్ అధ్యక్షతన సోమవారం రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి భిక్షపతి, రాగల్ల ఉపేందర్, జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్, ఇరుముల నర్సయ్య, జిల్లా అధికార ప్రతినిధి బొట్ల మహేష్, గాదె శ్రీధర్, జేరిపోతుల సుధాకర్, బహుజన ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ అక్కనపల్లి వెంకటేశ్వర్లు, ఎఎంసీ డైరెక్టర్ మారపాక వసంత్, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు గాదె పృథ్వీ, జలగం ప్రవీణ్, ప్రతాప్, మురళీకిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తకు నివాళి..

కుటుంబానికి పరామర్శ..

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని పెద్దబాయి తండా గ్రామ పంచాయతీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డీసీసీ మెంబర్ వాంకుడోతు లాలూనాయక్ అనారో గ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. సోమవారం పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆయన భౌతిక గాయంపై పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమనర్సయ్య, పాలకుర్తి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు భిక్షపతితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత గుట్కాలు అమ్మితే చర్యలు

నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ నిషేధిత పొగాకు గుట్కా ప్యాకెట్లు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై చింత రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలోని మైదం చెరువు తండాకు చెందిన జాటోతు సరిత అక్రమంగా పొగాకు గుట్కా ప్యాకెట్లు అమ్ముతుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

వైభవంగా శ్రీ గోదారంగనాథుల కళ్యాణం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

డివిజన్ కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థా నంలో ధనుర్మాసం సందర్భంగా సోమవారం తిరుమలనాథ స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు కలకోట రామానుజచార్యులు, అర్చకులు జీడికంటి వరుణాచార్యులు వేదపండితుల మంత్రోచ్చరణలతో గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు. ఈకార్యక్రమంలో యాద శ్రీనివాస్, కొలిపాక సతీష్, తెల్లాకుల రామక్రిష్ణ, నరేందర్, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సవాలతో భోగి పండుగ

రంగవల్లులతో అలంకరణ

నవతెలంగాణ-పాలకుర్తి

ఆనందోత్సవాలతో ప్రజలు భోగి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సోమవారం భోగి పండుగ సందర్భంగా మహిళలు ఇళ్ళ ముందు రంగవల్లులతో ముగ్గులు వేసి అలంకరించారు. భోగి, సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో సందడిగా మారింది. సంక్రాంతి పండుగ పిండి వంటలకు తెలంగాణ ప్రత్యేకంగా నిలుస్తుంది. భోగి పండుగ సందర్భంగా ఇళ్ళ ముందు మహిళలు ముగ్గులు వేయడం ప్రత్యేకతను సంతరించుకుంటుంది. భోగి, సంక్రాంతి పండుగలతో ప్రజలు పిండి వంటల్లో నిమగ్నమయ్యారు.

బీజేపీ మండల అధ్యక్షుడుగా సంపత్ నియామకం

నవతెలంగాణ-లింగాలఘనపురం

బీజేపీ మండల అధ్యక్షుడిగా కె.సంపత్‌ను నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు అరుల్ల దశమంత్ రెడ్డి సోమవారం అందించారు. ఈసందర్భంగా నాపై నమ్మకంతో నన్ను నియమించిన జనగామ జిల్లా అధ్యక్షుడు అరుట్ల దశమంత్‌రెడ్డి, మాజీ మంత్రి గుండె విజయరామారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి కి, ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ అంజిరెడ్డి, పెరుమాండ్ల వెంకటేష్, మండలంలోని సీనియర్ నాయకులకు, బూత్ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు.

